18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 30 సెప్టెంబర్ 2024 | పేజీలు 10

# టీచర్ టు యూట్యూబర్..

- పాఠశాల బోధనలకు తిలోదకాలు
- యూట్యూబ్ లో వీడియోలకే ప్రాధాన్యత..
- సివిల్ కోడ్ ఉల్లఘించి మరీ కోచింగ్ సెంటర్లలో తర్ఫీదు..
- ప్రభుత్వ విధులు మరిచి ప్రైవేట్ సేవలో తరింపు...
- డిఈఓ అయినా కలెక్టర్ అయినా డోంట్ కేర్ అంటున్న యోగేంద్ర...

రాప్తాడు రూరల్ మేజర్ న్యూస్



వేలకు వేలు వేతనం తీసుకుంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు మల్లెం యోగేంద్ర నమ్ముల పూలకుంట మండలం మర్రి కోమల దిన్నె ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు చెప్పడం ఏనాడో మరిచారు. పోటీ పరీక్షలకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వడం మొదలు ఈయన లో మరో కూడా మొదలవుతుంది. ఒక్కసారిగా క్రియేటర్ బయటికి వస్తాడు. తానేదో అద్భుతాలు సృష్టించే మెజీషియన్ గా తనకు తాను ఎలివేషన్ ఇచ్చుకుంటాడు. బుర్రలో సరుకు తక్కువ ఉన్న తానేదో అపర జ్ఞాన సంపన్నుడిగా కలరింగ్ ఇస్తాడు. లేని డిమాండ్ ఉన్నట్టుగా క్రియేట్ చేయడం లో మాత్రం యోగేంద్ర క్రియేటరే అని అంటుంటారు అతని సన్నిహితులు. పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన ఈ అయ్యవారు ప్రభుత్వ విధులను మరిచి ప్రైవేట్ సేవలో తరిస్తున్నారు.

మిగతా 2లో

## అనధికార లేఅవుట్‌పై ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఆగ్రహం

## చర్యలు షురూ..

# ఇక దబిడి దిబిడే..!

- అమ్మడం కొనడం నేరమంటూ అహుడా హెచ్చరిక బోర్డు ఏర్పాటు
- నేడో, రేపో అనధికార వెంచర్ లోని నిర్మాణాలు తొలగింపు
- చర్యలు లేని పక్షంలో ఆందోళనకు కమ్యూనిస్టు, ప్రజా సంఘాల ప్రణాళికలు
- ప్రభుత్వానికి రూ. 9కోట్ల ఆదాయంపైనే ఉన్నతాధికారుల దృష్టి

అనంతపురం, మేజర్ న్యూస్ :

అయితే మొదట్లో ఎవరూ ఆ వెంచర్ జోలికి వెళ్లకుండా తాము ఫలానా ఎమ్మెల్యే తాలూకా, తమకు అఖిలపక్షాల మద్దతు ఉందని పలువురు వద్ద కారుచౌవక మాటలతో తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఇదే విషయాన్ని మేజర్ న్యూస్ నేటి దినపత్రిక సెప్టెంబర్ 23న రూ. 5 కోట్లు పంపకాలు, ఎమ్మెల్యే పేరు చెప్పి వసూళ్లు అమ్మ శ్రావణి మేలుకో అంటూ ఒక కథనాన్ని ప్రముఖంగా ప్రచురించింది. ఈ విషయంపై జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యే శ్రావణి సైతం ఆగ్రహం వ్యక్తం చేసి చర్యల దిశగా స్థానిక పంచాయతీ అధికారులను, అహుడా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. చర్యలు షురూ ఇక దబిడి దిబిడే..

04



అదే వెంచర్ వద్ద అహుడా అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు




శింగనమల నియోజకవర్గంలో బుక్కరాయసముద్రం మండలానికి ఆనుకొని తాడిపత్రి వైపుగా పోయే ప్రధాన రహదారి పక్కనే సర్వేనెంబర్ 159, 160 లో ఓ అన్నదికారిక వెంచర్ 7 ఎకరాల్లో ఏర్పాటైన విషయం అందరికీ విధితమే. ఈ వెంచర్ ద్వారా అక్షరాలా ప్రభుత్వానికి రూ.9కోట్ల మేర పన్ను రూపంలో ఆదాయం సమకూరాల్సి ఉంది. అది కూడా పంచాయతీ, అహుడా అనుమతి మేరకు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ పన్ను చెల్లించాల్సి ఉండగా అదేమీ చేయకుండా వెంచర్ నిర్వహకులు 40 అడుగుల రోడ్డు కాకుండా చిన్నపాటి రోడ్లు వేసి సెంటు రూ.లక్షల్లో విక్రయాలు చేపట్టారు.



## తెలుగు తమ్ముళ్ల

# పంతం నెగ్గినట్లేనా?

- ధర్నాతో కూటమిలో మార్పుకు సంకేతాలు
- కూటమిలోని బిజెపి కి బోధపడిందా
- కమిషనర్ రూపంలో ఏకమైన మూడు పార్టీలు
- పరిటాల ఇంట ముగిసిన అంతర్గత చర్చలు
- ఇదితాత్కాలికమా లేదా ఐదేళ్లు కొనసాగేనా?

ధర్మవరం మేజర్ న్యూస్:

ధర్మవరం ఎన్డీఏ కూటమిలో మున్సిపల్ కమిషనర్ నియామకంలో నెలకొన్న విబేధాలు తీవ్ర స్థాయిలో భగ్గుమన్నాయి. కూటమిలోని తెలుగుదేశంపార్టీ అభిప్రాయానికి బిన్నంగా బీజేపీ నాయకత్వం వ్యవహరించడమే ధర్మవరంలో జరిగిన రాద్ధాంతానికి కారణంగా మిగులుతోంది.

మిగతా 03



## పిడుగు పాటుకు

# దంపతులు బలి

- తీవ్రంగా గాయపడ్డ కుమారుడు...
- రెండు పాడి ఆవులు మృతి
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి, ఎంపీ
- నివాళులర్పించిన వెంకటేశ్వరరావు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు

గోరంట్ల, మేజర్ న్యూస్ :

భారీ వర్షాల కారణంగా ఆదివారం తెల్లవారు జామున పిడుగు పాటుకు దంపతులు బలి అయిన ఘటన మండల పరిధిలోని దిగువ గంగంపల్లిలో చోటు చేసుకుంది.

మిగతా 2లో

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎదుట ప్రైవేటు అంబులెన్స్ నిర్వాహకుల దందా కొనసాగుతోంది. ఎలాంటి అనుమతులు, రిజిస్ట్రేషన్ లేకుండా ఇష్టానుసారంగా వారు చెప్పినదే వేదంగా ధరల పట్టికను నిర్దేశించి సామాన్య ప్రజలను పట్టిపీడిస్తున్నారు.







## ప్రైవేటు అంబులెన్స్ నిర్వాహకుల

# దోపిడీకి అడ్డే లేదు..!

అనంతపురం మేజర్ న్యూస్ :

ఇటీవల నగరానికి చెందిన ప్రముఖ కెమెరామెన్ మృతిచెందగా వారి బంధువు అంబులెన్స్ ద్వారా మృతదేహాన్ని వారి ఇంటికి చేర్చాడు. తమ అనుమతి లేకుండా సీరియల్ ప్రకారం రాకుండా ఎలా వెళ్ళావ్ అటూ ప్రశ్నించి అతనిని ఒక నెలపాటు స్టాండ్‌లోకి రాకుండా నిబంధన విధించారు. అనధికారికంగా స్టాండ్ ఏర్పాటు చేసి నిబంధనలు పెట్టేందుకు ఎవరు

## ఇష్టానుసారంగా ధరల నిర్ణయం

- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎదుట ఇస్తారాజ్యం
- ఎలాంటి అనుమతులు రిజిస్ట్రేషన్ లేకుండా వ్యవహారం
- అడిగినంత ఇచ్చుకోలేక లబోదిబోమంటున్న రోగులు..

మిగతా 4లో

కార్మిక సంఘం పేరుతో ఇష్టానుసారంగా ఎలాంటి అనుమతులు లేని ఆటో యూనియన్‌కి సంబంధించిన రిజిస్ట్రేషన్ తీసుకువచ్చి బోర్డులో రిజిస్ట్రేషన్ చేయించిన సంవత్సరాన్ని నమోదు చేయకుండా పేద ప్రజల పాలిట వారు శాపంగా మారారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పెద్దల నిర్లక్ష్యం నేపథ్యంలో ప్రైవేటు అంబులెన్స్ నిర్వాహకుల దందా యథేచ్ఛగా సాగుతోంది.

## సమ్మెలోకి నీల కంఠాపురం వాటర్ వర్కర్స్

**కూడేరు, మేజర్ న్యూస్ :** నీలకంఠాపురం శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్కర్స్ ఆదివారం ఉదయం 11 గంటలకు రాయదుర్గం ఫేస్ ఫోర్ పీ.ఏ.బీ.ఆర్, ఆలూరు, వీరాపురం మరియు రాయదుర్గం మోటార్లను బంద్ చేయడం జరిగింది. కార్మికులకు రావలసినటువంటి ఎనిమిది నెలల జీతాలు, ఏండ్ల తరబడి ఉన్నటువంటి పీఎఫ్ బకాయిలు, కాంట్రాక్టర్ శివశంకర్ రెడ్డి ఎనిమిది మంది కార్మికులకు ఫిబ్రవరి నెల నుండి జీతాలు వేయాలని, కార్మికులకు రావాల్సినటువంటి జీవితంలో కోత విధించిన రూ.4500లు చెల్లించాలని డిమాండ్ సేసఖ్తు ఆదివారం ఉదయం 11 మెరుపు సమ్మె చేయడం జరిగిందని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎర్రిస్వామి తెలిపారు.

## ఈతకు వెళ్లి బాలుడు మృతి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామంలో ఆదివారం ఈతకు వెళ్లి మల్లెల హర్షవర్ధన్(15)సం అనే బాలుడు మరణించినట్లు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. పోలీసుల వివరాల మేరకు సజ్జలదిన్నె గ్రామ పరిధి పెన్నా నదిలో ఉన్న నీటి గుంతల్లోకి ఈత కోసం అని హర్షవర్ధన్ మరికొంతమంది వెళ్లినట్లు తెలిపారు.ఈత కొడుతు హర్షవర్ధన్ ప్రమాదవశాత్తు లోతైన గుంతలు కావడంతో ఒక్కసారిగా మునిగిపోయాడు. దీంతో అక్కడే బట్టలు ఉతుకుతూ గమనించిన స్థానికులు బాలుని బయటకు తీసి ప్రభుత్వా సుపత్రి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి బాలుడు మరణించినట్లు నిర్ధారించారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** సీఎం రిలీఫ్ ఫండ్ కింద మం జూరైన చెక్కులను మొ దటి విడతగా పుట్లూరు మండలం అరటివేముల గ్రామానికి చెందిన వారికి ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ ఆదివారం చెక్కులు అందజేశారు.బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో హమాలీ కాలనిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో ఇద్దరు నిరు పేద విద్యార్థులు ఆర్థిక స్తోమత లేక పాఠశాలకు వెళ్ళడం లేదు ఇంటి దగ్గర ఉన్నాం అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించారు.వారికి విద్య సామాగ్రి పంపిణీచేసి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సింగనమల టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి, టిసి బాబు,రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి బిజెపిలో చేరిన భూమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం చెందిన వైసీపీ నాయకులు భూమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బీజేపీలోకి ఆదివారం చేరారు. బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వంశీకృష్ణ, జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు సమక్షంలో శింగనమల నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ గంగా రాజేశ్ ఆధ్వర్యంలో భూమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనకు ఆకర్షితుల్కె బీజేపీలోకి చేరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని, గ్రామస్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ లలిత్ కుమార్, బీజేవైఎం రాయలసీమ జోనల్ ఇంచార్జీ తోట సూర్యప్రకాష్ రెడ్డి, అనంతపురం జిల్లా బీజేవైఎం, బీజేపీ నాయకులు నాయకులు పాల్గొన్నారు.







## పిడుగు పాటుకు
# దంపతులు బలి

▸▸ మొదటి పేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని దిగువ గంగంపల్లి గ్రామంలో దశరతనాయక్(48), దేవి బాయ్(45) లు వ్యవసాయం చేసుకుంటూ జీవించేవారు. ఆదివారం తెల్లవారుజామున 6గంటల సమయంలో పాలు పిండటానికి పశువుల పాకలో వెళ్లగా భారీ వర్షం కారణంగా వారి సమయంలో పిడుగు పడటంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో వారి కుమారుడు కూడా తీవ్రంగా గాయపడటంతో పాటు రెండు పాడి ఆవులు మృతి చెందాయి. తీవ్రంగా గాయపడిన మృతుల కుమారుడు జగదీశ్‌నాయక్‌ను చికిత్స కోసం పుట్టపర్తి ఆసుపత్రికి తరలించగా వైద్యుల సూచన మేరకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కళ్ల ఎదుటే తిరిగిన వారు సెకనుల వ్యవధిలో పిడుగుపాటు పడి మృతి చెందడంతో బంధువుల రోదనలు మిన్నంటాయి. విషయం తెలుసుకున్న ఆర్డీఓ భాగ్యరేఖ, తహశీల్దారు మారుతిప్రసాద్, సిఐ బోయశేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రభుత్వం పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని మృతులకు రూ.4లక్షల చొప్పున, గాయపడ్డ వ్యక్తి రూ.50వేలు, మృతి చెందిన పాడి ఆవులకు రూ.37500లు చొప్పున అందజేసి ఆదుకుంటామని వారు తెలిపారు. విషయం తెలుసుకున్న బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథిలు దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి మృతులకు తన ప్రగాఢ సంతాపం తెలుపుతూ ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు ఆసుపత్రికి వద్దకు చేరుకొని నివాళులర్పించి దహన సంస్కారాల కోసం ఆర్థిక సాయం అందజేశారు.

# టీచర్ టు యూట్యూబర్..







▸▸ మొదటి పేజీ తరువాయి

సివిల్ కోడ్ ఉల్లంఘించి ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో పోటీ పరీక్షలకు తర్ఫీదు ఇస్తున్నాడు. అక్కడితోనే ఆగకుండా కొన్ని పబ్లికేషన్స్ తో కుమ్మకై వాటిని ప్రమోట్ చేసే పనిలో తాను ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడైన విషయాన్ని కూడా మరిచిపోయాడు. మడకశిర మండలం చండకచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అక్రమంగా నడుపుతున్న మ్యాథమెటిక్స్ యూట్యూబ్ ఛానల్ ప్రమోషన్ కి ప్రతి నెల వేలాది రూపాయలు తీసుకుంటున్నాడు. గతంలో ఉద్యోగాలు సాధించిన విజేతలను ఇంటర్వ్యూల పేరుతో వారి వ్యక్తిగత విషయాలు తెలుసుకుని ఆ తర్వాత బ్లాక్ మెయిల్ కు పాల్పడడం ఇతనిలోని మరో కోణం. ఒకానొక సందర్భంలో ఓ కోచింగ్ సెంటర్లో అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో ఆ కోచింగ్ సెంటర్ వారు ఇతన్ని ఆ దరిదాపుల్లోకి కూడా రానివ్వడం లేదు. ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో ఫ్యాకల్టీగా.. పబ్లికేషన్స్ ప్రమోటర్గా యూట్యూబ్లో పదుల సంఖ్యలో వీడియోలు తీస్తున్న సంబంధిత అధికారులు స్పందించడం లేదు. సివిల్ కోడ్ ఉల్లంఘించి మరి యూట్యూబ్ లో హల్చల్ చేస్తున్న యోగేంద్ర పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అతని వద్ద ప్రస్తావిస్తే.. డి ఈ ఓ అయినా.. కలెక్టర్ అయినా.. డోంట్ కేర్ అంటున్నాడు. నెల నెల తాను మామూలు పంపుతున్నానని.. అలాంటప్పుడు నాపై చర్యలు తీసుకునే సీన్ వారికి లేదంటూ బాహటంగానే చెబుతున్నాడు. మరి ఇంత బరితెగించి మాట్లాడడమే కాకుండా.. వాస్తవమే అన్నట్టుగా యూట్యూబ్ లో వీడియోలు అప్లోడ్ చేస్తున్న యోగేంద్ర పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని సచీలతను నిరూపించుకుంటారా.. సివిల్ కోడ్ ఉల్లంఘిస్తున్న యోగేంద్ర చెబుతున్న ( ఇస్తున్న) మామూళ్లను చూసి చూడనట్లు వదిలేస్తారా.. ఆ ఉన్నత అధికారులే సమాధానం చెప్పాలి.



## రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాలను
# జయప్రదం చేయండి

**అక్టోబర్ 5 నుంచి 8 వరకు అనంతపురంలో సమావేశాలు**

**కేరళ ప్రణాలిక సంఘం అధ్యక్షుడు వికె రామచంద్రన్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం కోసం అక్టోబర్ 5 నుంచి 8 తేదీలలో అనంతపురం లో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా లెనిన్ శత జయంతి కి విచ్చేసిన కేరళ రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షుడు వి,కె రామచంద్రన్ ఎస్ఎఫ్ఐ విస్తృత సాయి పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కేరళ ప్రణాళిక సంఘం అధ్యక్షుడు వీ,కే రామచంద్రన్ మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి విద్య వ్యాపారీకరణ ప్రైవేటీకరణ కాషాయం చేసే ప్రయత్నం జరుగుతుంది అందులో భాగంగా దేశం లో నూతన జాతీయ విద్యా విధానం తీసుకుని రావడం ఇది రాష్ట్రాల హక్కులు కాలు రాస్తుంది విద్య ఉమ్మడి జాబితా అయినప్పటికీ రాష్ట్ర ప్రమేయం లేకుండా చేస్తుంది దీనిని కేరళ ప్రభుత్వం వ్యతిరేకిస్తుంది మిగతా రాష్ట్రాలు కలిసి రావాలి దేశంలో విద్య పేద బడుగు బలహీన వర్గాలు అందరికీ ప్రభుత్వ విద్యఅందే విధంగా కలిసి పోరాటం కొనసాగించాలి అందులో ఎస్ఎఫ్ఐ ప్రయత్నంలో భాగంగా అక్టోబర్ 5,6,7,8 రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశాలలో కేంద్రంలో బిజెపి విధానాలు వ్యతిరేకంగా పోరాటానికి ఎస్ఎఫ్ఐ శ్రీకారం చుడుతుంది. అదేవిధంగా రాష్ట్రంలో వైద్య విద్య ప్రైవేటీకరణ చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఎంసి కు లేఖ రాయడం దౌర్భాగ్యం దీనిని ఎస్ఎఫ్ఐ ఖండిస్తుంది అదేవిధంగా పీజీ విద్యార్థుల కోసం స్కాలర్షిప్ రద్దు చేయడంలో జీవో నెంబర్ 77 ప్రధాన పాత్ర పోషిస్తుంది దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలి అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేసి యూనివర్సిటీలు అభివృద్ధి కోసం ప్రభుత్వం ముందడుగు వేయాలి చాలా యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులు లేక విద్యార్థులు లేక యూనివర్సిటీలో మూతపడబో తున్నాయి. దానితోపాటు డిగ్రీ కళాశాల విద్యార్థులకు మేజర్ మైనర్ సబ్జెక్టుల ను రద్దుచేసి ఇంటెన్సిప్ విధానాన్ని ఉపసంహరించుకొని డిగ్రీ కళాశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం ముందడుగు వేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు భీమేష్,శివ,వంశి ఎస్ఎఫ్ఐ అనంతపురం నగర నాయకులు గణేష్, సోము,సాయి ఎస్కే యూనివర్సిటీ నాయకులు మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గుడి గోపురంపై రంధ్రం



**తనకల్లు ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక షిరిడి సాయి బాబా గుడి గోపురం పై ఆదివారం తెల్లవారుజామున పిడుగు పడి గోపురం రంధ్రం పడడం జరిగింది. తెల్లవారు జామున నాలుగు గంటల సమయంలో భారీ ఉరుములు మెరుపుల తో వర్షము కురుస్తుండగా ఒక పెద్ద శబ్దం రావడంతో పక్కనే నివసిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది ఆలయ కమిటీ వారికి ఫోన్ ద్వారా సమా చారం అందించడంతో వారి ఆలయమును పరిశీలించి గుడి గోపురంలో రంధ్రం బడి చిన్నపాటి బీటలు వారినట్లు ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ తెలిపారు. ఆలయం లో భూగర్భంలో ఎర్తింగ్ ఉండడంతో పెద్ద ప్రమాదము సంభవించలేదని , బాబానే ఆలయాన్ని కాపాడుకున్నాడని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

### తెలుగు తమ్ముళ్ల

# పంతం నెగ్గినట్లేనా?

▸▸ మొదటి పేజీ తరువాయి

వైసీపీకి అంటకాగిన కమిషనర్ నియామకం జరగడంతో టీడీపీలో తీవ్ర ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకోవడం, గతనెలరోజులుగా వాటిని విభేదిస్తుండగా మంత్రి సత్యకుమార్పైతం కమిషనర్ను వెనుకేసుకుని రావడంతో టీడీపీ శ్రేణులు ఫైర్అయ్యారు. దీంతో టీడీపీ శ్రేణులంతా ఏకమై ఎన్డీఏ కార్యాలయం ముందే ధర్నాకు దిగడంతో ఇది కాస్తా రాష్ట్ర వ్యాప్తంగా సంచనలం రేకెత్తించింది. చివరికి మంత్రిసత్యకుమార్ను సైతం అడ్డగిం చి కాన్వాయ్ను కదలకుండా చేశారు. తమ వల్లే ఈ పరిస్థితి దాపురిస్తుందోమోనన్న ఆందోళనతో మంత్రి సత్యకుమార్ వర్గం తన పార్టీకి పైస్థాయి నుంచి ఎక్కడ ఇబ్బంది కలుగుతుందోనన్న ఆందోళన వారిలో వ్యక్తమైనట్లు తెలుస్తోంది. శనివారం టీడీపీ శ్రేణులు బారీ ఎత్తున నిర్వహించిన ధర్నాతో ఉలిక్కిపడిన బీజేపీ అధిష్టానం ఒక నిర్ణయానికి వచ్చినట్టు ఉంది. శనివారం రాత్రే అనంతపురంలో పరిటాల ఇంటా అం తర్గతంగా సమావేశం నిర్వహించి ధర్మవరంలో రగడకు ప్రదాన కారణాన్ని విశ్లేషిస్తూ భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చేపట్టబోయే కార్యక్రమాలకు ముందుగానే ఎన్డీఏలోవిబేధాలు రాకుండా ఏ కార్యక్రమాలు ఎలా చేపట్టాలన్న దానిపై చర్చలు జరిపినట్టు సమాచారం. ఈ చర్చలు పట్ల మూడు పార్టీలు సానుకూలంగా వ్యవహరించడంతోపాటు ప్రస్తుత వివాదాస్పద కమిషనర్ను సరండర్ చేస్తూ భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఐకమత్యంతో ముందుకెళ్లాలనన్న ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అందులోభాగంగానే మూడు పార్టీలు ధర్మవరంలో మీడియా ముందుకు వచ్చి తామం తా ఒక్కటేనని అన్నదమ్ములం అన్నాక చిన్నచిన్న సంఘటనలు కానీ జరుగుతుం టాయని భవిష్యత్తులో సర్దుకుపోతాయంటూ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఇంతవరకు జరిగిన వారి మధ్య విబేదాలు కాస్తా టీకప్పులో తుఫానులా ఆవిరైపోయినట్టు అయింది

**ఇది తాత్కాలికమా లేదా ఐదేళ్లు కొనసాగేనా..**

ఎన్డీఏ కూటమిలో ప్రధానంగా టీడీపీ, బీజేపీ వర్గాల మధ్య నెలకొన్న విబేదాలు తీవ్ర స్థాయిలో ముదరడం చివరికి సత్యకుమార్ యాదవ్ జోక్యం చేసుకోవడంతో విబేదాలకు బ్రేక్ లువడ్డాయి. అయితే వీరి మధ్యవిబేధాలు పూర్తిగా సమిషిపోవడం తాత్కాలికమేనా లేదా ఐదేళ్లపాటు వీరి మధ్య ఐక్యత కొనసాగుతుందా అన్నది నియోజకవర్గ ప్రజల్లో డాలర్ ప్రశ్నగా మిగులుతోంది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మూడు పార్టీల మధ్య అంతర్గత విబేధాలు మొదలయ్యాయి. తమను డామినేట్ చేస్తూ మాకు విలువ లేకుండా చేస్తున్నారంటూ టీడీపీ వర్గీయులు నేరుగా బీజేపీ కార్యాలయానికి వెళ్లి



కిందిస్థాయి సిబ్బందితో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఈ చర్చలు కూడా కొంత మేర వీరి మధ్య మరింత ఆఘాదాన్ని తీసుకురావడం ఆదే సమయంలో వివాదాస్పద కమిషనర్ మల్లికార్జునను నియమించుకోవడంతో వారి మధ్య ఉన్న విబేధాలు కాస్తా ముదిరి పాకానపడ్డాయి.

**వివాదాస్పద కమిషనరు..**

మున్సిపల్ కార్యాలయంలోకి రానివ్వకుండా అడ్డుకుంటూ వస్తున్నారు. దీంతో శనివారం కూడా కార్యాలయానికి కమిషనర్ వస్తే ఎక్కడ అడ్డుకుంటారోనన్న ఆలోచనతో ఏకంగా తన క్యాంప్ కార్యాలయంలోనే కమిషనర్ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతేకాకుండా కమిషనర్ బాధ్యతగా పనిచేసే వ్యక్తి అని రాజకీయ విమర్శలు వస్తుంటాయని అటువంటివిపట్టించుకోమని అతనే కొనసాగుతాడంటూ పాత్రికేయ సమావేశంలో పేర్కొనడంతో టీడీపీ శ్రేణులు అగ్గిమీద గుగ్గిలమయ్యారు. టీడీపీ శ్రేణులంతా ఏకమై బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించి అక్కడే రోడ్డుపై ధర్నా చేయడంతో అది కాస్తా రాష్ట్రవ్యాప్తంగా సంచనలం రేకెత్తించడంతో ఎట్టకేలకువారి మధ్య సానుకూల చర్చలవరకు దారితీసినట్టు తెలుస్తోంది. అయితే వీరిమధ్య సమస్యలు తొలగి పోయాయని మూడు పారీల మధ్య ఐక్యత కొనసాగుతుందని బాహాటంగా పేర్కొన్నప్పటికి ఈ స్నేహం తాత్కాలికమా లేదా ఐదేళ్లు కొనసాగుతుందా అన్నది పలువురిలో ఆసక్తి రేపుతోంది.

**కూటమిలో ఈ ఐక్యతే మాకు కావాల్సింది..**

ఎట్టకేలకు ఎన్డీఏ కూటమి మధ్య విబేదాలు తారాస్థాయికి చేరినప్పటికి చివరికి మూడు పార్టీల ప్రదాన నాయకులు ఏకమై ఒకతాటికి రావడం పట్ల కూటమి శ్రేణుల్లో ఆనందం వెల్లువిరుస్తోంది. ఈ ఆనందమే మాకు కావాల్సిందంటూ మూడు పార్టీలకు చెందిన సామాన్యకార్యకర్తలు సైతం తమ మనోభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. కూటమిలో చిచ్చుపెట్టడానికి వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని సామాన్య కార్యకర్తలమైన మేమే ఆ విషయాన్ని పసిగట్టుతుంటే అధినాయకులకు వైసీపీ నాయకుల కుట్రలు, కుతం త్రాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నారని పలువురి నుంచి వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా కూటమిలోని అందరం ఏకమవ్వడం మా అందరిలో ఎనలేని ఆనం దాన్ని ఇస్తోందని ఇప్పటి నుంచి ఏ కార్యక్రమం జరిపిన మూడు పార్టీలు సమన్వయంతో పనిచేసుకుంటూ వెళితే ఎవరు మనల్ని విడదీయలేరంటూ సామాన్య కార్యకర్తలు పేర్కొనడం విశేషం.



## ఎదురూరులో గడ్డివామి దగ్ధం

**- రూ. 1.5లక్ష నష్టం**

**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎదురూరు గ్రామంలో రామకృష్ణకు చెందిన గడ్డివాము ఆదివారం తెల్లవారుజామున అగ్నికి ఆహుతైంది. స్థానికుల సమాచారం మేరకు... గ్రామంలో పశువుల మేత కోసం సుమారు రూ. 1.50లక్షల విలువ గల వరిగడ్డి, వేరుశనగ పొట్టుతో వాము వేశారన్నారు. అయితే గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టడంతో అగ్నికి ఆహుతైందన్నారు. గమనించిన స్థానికులు మంటలు అదుపుచేసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. గుంతకల్లు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే గడ్డివాము పూర్తిగా కాలిపోయిందని బాధితుడు వాపోయాడు. విషయం తెలుసుకున్న సీఐ యుగంధర్ సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మఎన్సిపల్ మాజీ చైర్మన్ గౌస్పిరా, టీడీపీ సీనియర్ నాయకులు భాస్కర్నాయుడు,నారాయణప్ప, ఓబుళనాయుడు బాధితున్ని పరామర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పీ కొండాపురంలో కార్డెన్ సర్చ్



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలోని పీ కొండాపురం గ్రామంలో ఆదివారం వేకువజామున సీఐ యగంధర్ సిబ్బందితో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీషీటర్లు, పాత కేసుల్లో నిందితులు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితుల ఇళ్లల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. అనంతరం గ్రామ స్థులతో సమీక్షించారు. ప్రజలు ఘర్షణలకు పాల్పడకుండా శాంతియుతంగా ప్రశాం తంగా జీవించాలని సూచించారు. మట్కా, పేకాట, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్య కలాపాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. సమస్యలు సృష్టించినా, ప్రేరేపిం చేందుకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి స్థాయి నుంచే గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**ప్రముఖ సైకాలజిస్ట్ పాలిటెక్నిక్ వెల్నెస్ టీం కౌన్సిలర్**



**ఉరవకొండ, మేజర్ న్యూస :** గుండె మానవుని ఆరోగ్యం పై గననీయమైన భావం చూపుతోందని, ప్రతి విద్యార్థి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాలిటెక్నిక్ కళాశాల వెల్నెస్ టీం కౌన్సిలర్ వై . సురేష్ బాబు అన్నారు. ఆదివారం ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్న ముస్తూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు గుండె ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని సూచించారు. ప్రపంచ ఆర్ట్ పౌండేషన్ 1999 లో ఏర్పడి తొలిసారిగా 2000 ఏడాది సెప్టెంబర్ నెలలో ప్రపంచ గుండె దినోత్సవాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఏడాది వరల్డ్ ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుండె ఆరోగ్యం పట్ల బాధ్యత వహించడానికి వ్యక్తులను ప్రోత్సహించాలని, వారిని శక్తివంతం చేయాలని నినాదంతో పిలుపునిచ్చినట్లు తెలిపారు. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కనీసం 40నిమిషాల పాటు నడవాలని, నూనె, తీపి పదార్థాలు తక్కువగా భుజించాలని సూచించారు. చక్కటి నిద్రలో, మంచినీటిని సరైన మోతాదులో తీసుకోవాలని చెప్పారు. అధిక ఒత్తిడి ఉన్నప్పుడు యోగ, ధ్యానం, ప్రాణాయామం చేయాలని, మంచి మిత్రులతో కాలక్షేపం చేస్తే మేలన్నారు. 40ఏళ్లు దాటిన ప్రతి వ్యక్తి లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు, యుసిజి, 2డి ఏకో పరీక్షలు చేయించుకొని అనుభవజ్ఞులైన గుండె నిపుణులను సంప్రదించి వారి సూచనలను పాటించాలన్నారు. అధిక మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 14416ను వినియోగించుకోవాలని లేదా 1800 8914416 కు ఫోన్ చేసి తగు సలహాలను సూచనలను తెలుసుకునేందుకు వెసలు బాటు ఉన్నట్లు గుర్తు చేశారు. ప్రతి పాలిటెక్నిక్ కళాశాలలో డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు పాలిటెక్నిక్ వెల్నెస్ టీములు ప్రిన్సిపాల్ ఉత్తర్వుల ద్వారా ఏర్పాటు చేశారని ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కౌన్సిలర్ వై. సురేష్ బాబు తెలిపారు.

## అనంత అర్బన్ నుంచి బీజేపీలోకి భారీ చేరికలు

**-సీపీఐ నుంచి వడ్డే శ్రీనాథ్ ఆధ్వర్యంలో 300 మంది చేరిక**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము నగరంలోని పాత ఊరు 10వ డివిజన్ పరిధిలోని కమ్యూనిస్టు పార్టీ కుటుంబానికి చెందిన వడ్డే ఉప్పు శ్రీనాథ్ ఆధ్వర్యంలో దాదాపు 300 మంది ఆదివారం బీజేపీలో చేరారు. ముఖ్య అతిథులుగా హాజరైన బీజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు వంశీకృష్ణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాలుల, అనంత పార్లమెంట్ కన్వీనర్ లలిత్ కుమార్కు వడ్డే శ్రీనాథ్కు బీజేపీ ఖండువాలు వేసి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు బీజేపీ నాయకులకు వడ్డే శ్రీనాథ్ అనుచరులు పూలవర్షం కురిపించి అఖండస్వాగతం పలికారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రేన్ సహాయంతో బీజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు వంశీకృష్ణ భారీ గజమాలతో సన్మానించారు. చేరిక కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ పాలనలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. బీజేపీ మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత దేశ ప్రజలందరి సంక్షేమమే లక్ష్యంగా పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మోదీ పాలన, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులై పెద్ద ఎత్తున యువత, ప్రజలు బీజేపీ వైపు అకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కుటుంబ పాలన, అవినీతి ప్రాంతీయ పార్టీలకు కాలం చెల్లిందని, భవిష్యత్ బీజేపీదేనని ఆయన పేర్కొన్నారు. బీజేపీలో చేరిన వడ్డే శ్రీనాథ్ మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులో పార్టీలో చేరానని, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెవైయం రాష్ట్ర కార్యదర్శి అజేష్ యాదవ్, రాయలసీమ జోనల్ ఇంచార్జీ తోట సూర్య ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, శింగనమలసభ్యత్వ నమోదు ఇంచార్జి రాజేష్,జిల్లా బిజెవైయం ప్రధాన కార్యదర్శులు సాయినాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులు మనోహర్,కార్యదర్శి కుళ్ళాయ యాదవ్, ఓబీసీ మోర్చా నాయకులు అశోక్, దిలీప్, గంగాధర్,గౌతమ్,కొండ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిపిఐ ఆధ్వర్యంలో పల్లె నిద్ర

**పాల్గొననున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్**



**కూడేరు, మేజర్ న్యూస్ :** నేడు కూడేరు మండలంలోని పి నారాయణ పురం గ్రామ సిపిఐశాఖ సమావేశము పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఐ తాలూకా కార్యదర్శి జె మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సి జాఫర్, ఉరవకొండ తాలూకా ఇన్చార్జ్ కామ్రేడ్ బి కేశవరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ టి నారాయణమ్మ, పార్టీ సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు, టి రమణప్ప, పెరుగు సంగప్ప టి రమణ, కే మలరాయుడు తదితరులు పాల్గొంటారు. ముఖ్యంగా శాఖ సమావేశాలు పల్లెనిద్ర ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ శాఖల బలోపేతం మరియు గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, కార్మికులు కూలీలు, అంగన్వాడి వర్కర్స్, ఆశా వర్కర్స్, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై శాఖ సమావేశంలో చర్చించి పోరాట కార్యక్రమాలు నిర్వహించడానికి శాఖ సమావేశం పల్లెనిద్ర కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు.

# ప్రైవేటు అంబులెన్స్ నిర్వాహకుల దోపిడీకి అడ్డే లేదు.!!

▸▸ మొదటి పేజీ తరువాయి

అధికారంఇచ్చారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉరవకొండ కు చెందిన పేద కుటుంబ పెద్ద మృతి చెందడంతో వారి వద్ద ఎలాంటి డబ్బు లేకపోయినా తప్పనిసరిగా తమకు మాత్రం తాము నిర్దేశించిన రేటుకు అంబులెన్స్ పంపిస్తామంటూ వారు జలూమ్ చేశారు. దీంతో వారి దగ్గర డబ్బులు లేకపోవడంతో నగరం లోని ఓ స్వచ్ఛంద సంస్థకు చెందిన పలు వురు తమ సొంత నిధులతో వారికి డబ్బులను సమకూర్చారు. కనీస కనికరం లేకుండా ఇలాంటి వ్యవహారాలు రోజువారిగా జరుగుతున్నాయి అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి.



### ఇష్టానుసారంగా రేట్లు..

జిల్లా కేంద్రం నుంచి కర్నూలుకు అనంతపురం లోకల్ వెళ్లాలంటే వారు నిర్దేశించిన రేటు ప్రకారమే వెళ్లాల్సి ఉంటుంది. కాదని అంటే వారికి బండిని పంపకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న వైనం అనంతపురం నగరంలో కొనసాగుతోంది. అంబులెన్స్ నిర్వాహకులంతా ఏకమై సామాన్య రోగుల పాలిట వారు శాపంగా మారారు. బెంగళరుకు వెళ్లాలంటే చిన్న వాహనం అయితే 8700, పెద్ద వాహనం అయితే 11700 ఇలా ఇష్టానుసారంగా రేట్లను నిర్దేశించి రోగులకు తీవ్ర ఇబ్బందులు కలగజేస్తున్నారు. సాధారణంగా రేట్ల పట్టికకు ఆర్టీవో, సంబంధిత పోలీసు అధికారులు ఇతర అధికారుల ప్రమేయంతో ధరల పట్టికను నిర్దేశించాల్సిన అవసరం ఉంది. కానీ వీటికి ఎలాంటి నిబంధనలను పాటించకుండా కేవలం తమ నోటికి వచ్చినట్లు విధంగా వారు ధరల పట్టికను నిర్దేశించారని తీవ్ర స్థాయిలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటికి తోడుగా సాధారణంగా బెంగుళూరుకు వెళ్లాలంటే 6500 వరకు చార్జ్ చేసి తీసుకెళ్తున్న వైనాలు నగరంలోని వివిధ ప్రైవేటు ఆసుపత్రుల నుంచి కొనసాగుతోంది. వాటిని కాదని వీరు భిన్నంగా సాధారణం గా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చేవారు అత్యంత పేదవారు. వారిని దృష్టిలో పెట్టుకొని ధరల పట్టికను నిర్దేశించాల్సి ఉండగా ఇష్టానుసారంగా ధరల పట్టికను నిర్దేశించారని తీవ్రంగా విమర్శిస్తున్నారు.



### అంబులెన్స్ వారిపై ఉన్నతాధికారులకు నివేదించాం

అంబులెన్స్ వ్యవహారం గతంలో కానిస్టేబుల్ ఆక్సిజన్ అందక మృతి చెందిన ఘటనతో అప్రమత్తమై సంబంధిత ఉన్నతాధికారులకు అంబులెన్స్ నిర్వహికులకు సంబంధించిన పూర్తి నిబంధనలను పరీక్షించాలని నివేదికలు పంపాం.వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో తాము ఎవరిని ఉపేక్షించడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

● డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు
ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి
సూపరింటెండెంట్ అనంతపురం

### నిబంధనలు గాలికి వదిలేశారు

సాధారణంగా ఒక అంబులెన్స్ నిర్వహించాలంటే దానికి సంబంధించి ఫిట్నెస్ ఆర్టీవో పర్మిషన్ లెటర్, లైసెన్స్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్ సర్టిఫికెట్, ఆక్సిజన్ కిట్, ఎమర్జెన్సీ ఎక్విప్మెంట్, అందుబాటులో తప్పనిసరిగా టెక్నీషియన్, ట్యాక్స్ వాలిడేషన్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి. వీటికి తోడు ప్రతి బాడిగ సమయంలో తప్పనిసరిగా అంబులెన్స్కు సంబంధించిన నాలుగు టైర్లను పరీక్షించుకోవాలి. ఇవి ప్రధానమైన నిబంధనలు కానీ వీటిలో ఏ ఒక్కటి కూడా పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పేద ప్రజల ప్రాణాలతో వారు చెలగాటమాడుతున్నారంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా అధిక ధరలతో సామాన్య రోగుల ప్రాణాలకు వారు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ తీవ్రస్థాయిలో మండిపడుతు న్నారు. అదేవిధంగా అంబులెన్లకు సంబంధించి తప్పని సరిగా ఆక్సిజన్ టెక్నీషియన్ ఇతర నిబంధనల ను ఉద్దేశించి కొన్ని నిబంధనలను విధించారు. కానీ వాటికి సంబంధించి ఎలాంటి నిబంధనలను వారు పాటించ కుండా తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహ రిస్తూ పేద రోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. టెక్నీషియన్లు అందు బాటులో లేకపోతే కేవలం నామమాత్రపు అర్హత కలిగిన వారిని టెక్నీషియన్లుగా ఏర్పాటు చేసుకొని ప్రజల ప్రాణాలతో వారు సెలగాటమాడుతున్నారంటూ తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

### కనీస నిబంధనలు పాటించడం లేదు

అంబులెన్స్ లకు సంబంధించి కనీస నిబంధనలను పాటించకుండా పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇష్టం వచ్చినట్లు రేట్లను నిర్దేశించి పేద ప్రజల నుంచి లాభాపేక్షతో వ్యవహరిస్తున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అర్థం కాని పరిస్థితి నెలకొంది. పేదల పక్షాన తాము ముందుండి పోరాడుతాం. ఎంత దూరమైనా వెళ్తాం.

● నారాయణరెడ్డి, అనంతపురం



### పట్టించుకోని ఆర్టీవో.. మామూళ్ల మత్తులో జిల్లా అధికారులు..

ప్రైవేటు అంబులెన్స్ల దందా కొనసాగుతున్న ఆర్టీవో అధికారులు మాత్రం ఆ వైపు చూడడం లేదు. కేవలం వారు మామూళ్ల మత్తులో ఉంటూ వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారి పరిస్థితికి అనుమతులు ఎవరు ఇచ్చారంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతే వారికి సంబంధించి ఎవరు బాధ్యత వహిస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని పలువురు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అనంతపురం నగరంలో అంబులెన్స్ లకు అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. అదే విధంగా వాటికి సంబంధించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆసుపత్రి ప్రాంగణానికి సంబంధించి అంబులెన్స్ నిలబెట్టేందుకు అవకాశం ఎవరు కల్పించారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఇలాంటి తంతు కొనసాగుతోందా అంటూ వారు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఎక్కడా లేని నిబంధనలో అనంతలో మాత్రమే ఎందుకు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి నిబంధనలను ఎలాంటి అనుమతులు లేకుండా అనంతపురం నగరంలో అంబులెన్స్ల వ్యవహారం కొనసాగుతోందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. అధికార యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలోనే ఇలాంటి వ్యవహారం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతోందని తీవ్రంగా మండిపడుతున్నారు.

### అనధికారిక అంబులెన్స్ లను తొలగించాలి



ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అంబులెన్స్ స్టాండ్ ఏర్పాటు చేశారు. నిబంధనలను పూర్తిగా తుంగలోకి తొక్కి ఇలాంటి అనధికారికంగా నిర్వహిస్తున్న స్టాండ్లను తొలగించాలని కోరుతున్నాం. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే తర్వాత మేము కూడా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం.

● అరవింద రమేష్,అనంతపురం

### రోడ్డు నే కబ్జా చేశారు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఆనుకుని ఉన్న ప్రధాన రహదారికి సంబంధించిన రోడ్డును వీరు కబ్జా చేసి అందులో నిబంధనలకు విరుద్ధంగా బోర్డును ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఇటీవల కంచెను కూడా వేసి దానిని తొలగించారు. అలా ఏర్పాటు చేసేందుకు వారికి అనుమతులు ఎవరు ఇచ్చారంటూ ప్రశ్నిస్తున్నారు. తాము కూడా ఎలాంటి అనుమతులు లేకుండా అసాంఘిక కార్యకలాపాలను నిర్వహించేందుకు అనుమతులు ఇస్తారా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ముందు ఎవరి ఇష్టం వచ్చినట్లు వాహనాలను నిలుపుకుంటూ పోతే ఆసుపత్రికి వచ్చే సిబ్బంది వైద్యులు రోగుల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి వారిని ప్రోత్సహిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు.

---

# చర్యలు షురూ... ఇక దబిడి దిబిడే!!

▸▸ మొదటి పేజీ తరువాయి



వెంచర్ వద్ద పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు..

ఎక్కడైనా వ్యవసాయ భూమినీ వ్యవసాయేతర భూమిగా మార్చి ప్లాట్లు వేసి విక్రయించాలంటే సవాలక్ష ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ అన్ని రకాల పన్నులు చెల్లించాల్సిందే. అందులో భాగంగానే వెంచర్లో 40 అడుగుల రోడ్డు, వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకులు ఏర్పాటు, భూమి విలువపై 14 శాతం పన్ను, పబ్లిక్ పర్పస్ కోసం స్థలం వదలాల్సి ఉంది. ఇలా ఎన్నో ఎన్నెన్నో వెంచర్ నిర్వహణకు సంబంధించిన నియమ నిబంధనలు అన్ని వెంచర్ నిర్వాహకులు పాటించేలా చేసి ప్రభుత్వనికి ఆదాయం కూడా సమకూర్చాల్సి ఉంది. ఇదంతా ఏమీ లేకుండా ఇక్కడి వెంచర్ నిర్వహణ చేపట్టి యథేచ్ఛగా ప్లాట్లు అమ్మడం కొనడం చేపడుతున్నారు. ఇదే విషయంపై మేజర్ న్యూస్ సంబంధిత అధికార "పాలకులను అప్రమత్తం చేసింది. ఆ ప్రదేశంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసేలా కృషి చేసింది. అంతేకాదు మరో రెండు మూడు రోజుల్లో అనుమతులు తెచ్చుకొని పక్షంలో ఆ అన్నధికారిక వెంచర్లో ఏర్పాటుచేసిన నిర్మాణాలు తొలగించేందుకు సైతం అధికారులు వెనకడుగు వేయమని తెలియజేస్తున్నారు. అంతేకాదు ఈ వెంచర్ నిర్వాహకులు కమ్యూనిస్టులు, పలు ప్రజా సంఘాలకు ఇక్కడికి రాకుండా మామూళ్లు ఇచ్చామని చెప్పడం వల్ల నిజాయితీపరులైన వారు సైతం ఆగ్రహంగా ఉన్నారు. అనుకున్న మేరకే ఈ అనధికారిక వెంచర్ పై సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకొని పక్షంలో కమ్యూనిస్టు, ప్రజా సంఘాల నాయకులు సైతం ఆ అనధికారిక వెంచర్ వద్ద ఆందోళనలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారని తెలిసింది. ఇలాంటి అనధికారిక వెంచర్లకు సంబంధించి మరో ఆసక్తి కథనంతో మీ 'మేజర్ న్యూస్' పాఠకుల ముందుకు.

---

# ధర్మవరం కూటమిలో ఎలాంటి విభేదాలు లేవు

- గతంలో మున్సిపల్ కమిషనర్ నుంచి ఇబ్బందులు పడ్డాం
- అన్నిఅంశాలను పరిశీలిస్తామని సత్యకుమార్ చెప్పారు : పరిటాలశ్రీరామ్
- త్వరలోనే ఫుల్ స్టాప్ పడుతుంది:చిలకం
- మా మాధ్యవిబేధాలు వస్తే సంతోషించేవారు ఉన్నారు : సంధిరెడ్డి శ్రీనివాసులు
- మూడు పార్టీల లక్ష్యం ధర్మవరం అభివృద్ధే



ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం కూటమిలో ఎలాంటి విబేధాలులేవని, మా మూడు పార్టీల లక్ష్యం ధర్మవరం నియోజకవర్గ అభివృది అని నియోజకవర్గ టీడీపీఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకంమధుసూదన్రెడ్డి, బీజేపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు సంధిరెడ్డి శ్రీనివాసులు స్పష్టంచేశారు. ఆదివారం స్థానిక టీడీపీకార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో పరిటాలశ్రీరామ్ మాట్లాడారు... కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని, కమిషనర్ నియామకం అంశంపై తమకు అభ్యంతరాలు ఉన్నాయన్నారు. గతంలో ఆయన కమిషనర్గా పనిచేసిన సమయంలో వైసీపీకి అనకూ లంగా వ్యవహరించి టీడీపీ నేతలను ఇబ్బంది పెట్టారని, ఇదే అంశాన్ని మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయితే ఈ విషయాలను ఏపీ సత్యకుమార్కు తెలియవని చెప్పినట్టు వివరించారు. ఆయన అన్ని అంశాలనుపరిశీలించి కచ్చితంగా తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు చెప్పారన్నారు. ఎన్నికల ముందు మేము ఎలా కలిసి ఉన్నామో ఇప్పుడు అలాగే కలిసి ఉన్నామని స్పష్టంచేశారు. ధర్మవరాన్ని అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యమని పరిటాల శ్రీరామ్ అన్నారు. కచ్చితం. గా ధర్మవరంకు మంత్రి సత్యకుమార్ ప్లస్ అవుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మొదట ఆరునెలలు చిన్నచిన్న సంఘటనలు ఉంటాయని, అధికారులు, నాయకులు అంతా సెట్ కావడానికి సమయం పడుతుందన్నారు ఇప్పడిప్పుడే అన్నీ సెట్అవుతున్నాయని, ఇక ఫోకస్ అంతా అభివృద్ధి మీదే ఉంటుందన్నారు.గతంలో భూకబ్జాలు, అనేక అక్రమాలు గురించి కూడా సత్యకుమార్కు చెప్పామని, వాటిన్నింటిపై కూడా చర్యలు ఉంటాయన్నారు. ఇక్కడ చాలా మందికి జీవనోపాధికల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ఇటీవల ధర్మవరం సబ్జైలు వద్ద సంఘటన అనుకోకుండా జరిగిందన్నారు.

**అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..** ధర్మవరం మున్సిపల్ కమిషనర్ నియామకం ఉద్దేశ్యపూర్వకంగా జరిగిందికాదని, దీనిని అడ్డం పెట్టుకుని మామధ్య విబేధాలు ఉన్నట్టు చిత్రీకరిస్తున్నారన్నారు. సాధారణ బదిలీల్లో బాగంగా కమిషనర్ నియామకం జరిగిందని, ఇది మంత్రి సత్యకుమార్ తెలిసి జరిగింది కాదన్నారు. అయి తే ఆయన నియామకం పట్ల తమకున్న అభ్యంతరాలను సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కమిషనర్ గతంలో మా వాళ్లను ఇబ్బందులు పెట్టారని అందుకే మా కార్యకర్తలకు, నాయకులకు మల్లికార్జున రావడం ఇష్టం లేదన్నారు. దీనిపై మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. కమిషనర్ను దూరం పెడతారని ఆశిసు న్నామన్నారు. త్వరలో ఈ వివాదానికి ఫుల్స్టాప్ పడుతుందన్నారు.

**అదే విధంగా సంధిరెడ్డిశ్రీనివాసులు మాట్లాడుతూ..** కూటమి పార్టీల మద్య విబేధాలు, ఆపోహాలు వస్తే చూసి సంతోషించే వారు చాలా మంది ఉన్నారన్నారు. అయితే వారికి అలాం టి అవకాశం ఇవ్వమన్నారు. కమీషనర్ పై ఇలాంటి అభిప్రాయం ఉందని, మం త్రిసత్యకుమార్ కు తెలియదన్నారు. అది తెలిసిఉంటే ఈ నియామకం జరగదన్నారు. అబివృద్ధి కోణంలోనూ మంచి యువకుడు అధికారిగా రావాలని కోరుకున్నట్టు తెలిపారు. కచ్చితంగా పునరాలోచించి కమిషనర్ అంశాన్ని తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.



## మదరస ప్రారంభోత్సవానికి హాజరైన నగర మేయర్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని గుల్జార్ పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన మదరసా యే ఆయేషా నిశ్వాన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ జమీయల్ ఉలేమాయే హింద్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త హజరత్ ముఫ్తి సయ్యద్ మాసూమ్ సాఖిబ్ సాహెబ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. చిన్నారులకు చిన్నతనం నుంచే ఖురాన్ పట్టణాన్ని అలవాటుగా చేయాలని సూచించారు. ఖురాన్ ఖురాన్ పఠనం చేయడం దైవ కార్యమని సూచించారు. ఇహ పర లోకాలలో అత్యున్నత స్థాయికి చేరాలంటే ఖురాన్ పఠనం ను తమ నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీర్ సాహెబ్, మౌలానా ముస్తక్ అహ్మద్, ముతవల్లి అబ్దుల్ ఖయ్యూం, గుల్జర్ పెట్ ఖాజా, కమిటీ సభ్యులు, హాఫిజ్ సాహెబ్ .అబ్దుల్లా, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వం తీసుకున్న ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది : మాజీ మంత్రి పల్లె



పుట్టపర్తి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నియోజకవర్గ కేంద్రమైన పుట్టపర్తిలో జరిగిన టిడిపి సభ్యత్వ నమోదు అవగాహన సదస్సులో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు టఅరు మండలాల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ప్రమాదవశావత్తు మరణించిన, సహజ మరణాలకు పార్టీ సహాయం అందిస్తుదని అన్నారు. టిడిపి నాయకులు పార్టీ సభ్యత్వంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించ వలసిందిగా సూచించారు.

## ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోనీ జిల్లెడుకుంట గ్రామ సమీపంలో ఉన్నటువంటి రేషన్ షెడ్డు వద్ద ఆదివారం పేకాట స్థావరంపై పక్కా సమాచారం తో పట్టణ సీఐ రామారావు తన సిబ్బంది తో కలిసి దాడి చేయగా పేకాట నిర్వహిస్తున్న టువంటి ఏడు మంది వ్యక్తులను అరెస్ట్ చేసి, వారిపై కేసు నమోదు చేశామని పట్టణ సీఐ రామారావు తెలిపారు. వీరి వద్ద నుంచి 26,100రూపాయల నగదు లభ్యం కాగా, ఏడు మోటర్ సైకిలను మరియు ఆరు సెల్ ఫోన్ లను సీజ్ చేశామని ఆయన తెలిపారు. మండలంలో ఎక్కడైనా మట్కా, గ్యాంబ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహి స్తున్న వారి సమాచారం ఇవ్వవలసిందిగా మండల ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.



# పేదలందరికీ ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీద్వారా ఉచిత వైద్యం

**– మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



నల్లమాడ మేజర్ న్యూస్ : ప్రతి మనిషికి ఆరో గ్యమే మహాభా గ్యమని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్క్ గుండె ఆసు పత్రి వారిఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిం చిన ఉచిత గుండె వైద్య శిబిరానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవలు కింద పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా 20 లక్షల రూపాయలతో కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొం దేందుకు అవకాశం కల్పించిందన్నారు ఈఉచిత వైద్యం పొందే సౌకర్యం ప్రతి ఒక్కరికిఉందన్నారు. ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియం చేసుకో వాలని ఆయన కోరారు. ముఖ్యంగా మనిషి కష్టపడే తత్వాన్ని అలవర్చు కోవాలని సూచించారు . మారుతున్న కాలానికి అనుగుణంగా మనిషి తమ ఆహారపు అలవాట్లు మార్చుకో వాలని తెలిపారు. గుండె జబ్బులు రాకుండా ముందస్తుగా చికిత్సలు నిర్వహించు కోవాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉండా లంటే ధూమపా నం ,మద్యం మాంసం అలవాట్లకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని , మంచి ఆకుకూరలు ,కూరగాయలు పప్పు ధాన్యాలు ఆహారంగా ప్రతిఒక్కరూ వాడా లని సూచించారు. ప్రభుత్వం కల్పించే వైద్య సౌకర్యాలను పేదలు ఉపయోగిం చుకోవాలని కోరారు. ప్రమాదవ శాత్తు ఎవరై నా పేదలు మృతిచెందితే అలాంటి వారికి ప్రభుత్వం పది లక్షల రూపాయలు వరకు ఇచ్చే సౌకర్యం కూడా త్వరలో తీసుకొస్తుం దని తెలిపారు ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమా లతో పాటు అభివృద్ధిని చేపడుతోందని తెలిపారు. ఈ వైద్య శిబిరం నిర్వహించిన వైద్యులను అభినం దించారు. అదేవిధంగా ఎర్ర వంకపల్లిలో తెదేపా కార్యకర్త కుటుంబం నిర్వహిస్తున్న సీమంత కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. నల్ల మాడ లో టీడీపీ కార్య కర్త కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. గుండె జబ్బుతో బాధపడుతున్న టిడిపి కార్యకర్త వెంకటలక్ష్మి నీ పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజే శారు. ధైర్యంగా ఉండి,త్వరగా కోలుకొని ఆరోగ్యంతో ఉండాలని మాజీ మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్క్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ నాగరాజు ఉపాధ్యా యులు జేమ్స్ ,టీడీపీ మండల కన్వీనర్ మైలే శంకర్ ,రెడ్డిపల్లి నాయకులు డాక్టర్ నాయుడు ,ప్రేమానంద రెడ్డి , స్థానిక టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య సిఐ అర్జున్ నాయక్ అంత్యక్రియలు

**– పోలీస్ గౌరవ లాంఛనాలతో అంత్యక్రియలు**
**– ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ వి.రత్న**



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని అరవాండ్లపల్లి తాండ గ్రామానికి చెందిన సీఐ అర్జున్ నాయక్ ప్రొద్దుటూరులో విధులు నిర్వహిస్తూ కడపలోని తన నివాసంలో ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. కడప నుండి అంత్యక్రియల నిమిత్తం సొంత గ్రామం నల్లమాడ మండలం అరవాండ్లప ల్లి తాండాకు సి ఐ మృత దేహాన్ని తీసు కొచ్చారు. సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లా అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు అరవ వాండ్లపల్లి కి గ్రామానికి చేరుకుని సీఐ అర్జున్ నాయక్ మృతదేహా నికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. కుటుంబ సభ్యులను పరామ ర్శించి ధైర్యంగా ఉండాలని పోలీస్ శాఖ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులతోపాటు కడప ఏ ఆర్ పోలీ సుల గౌరవ లాంచనా లతో అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో పాటు ఈ అంత్యక్రియలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు నల్లమాడ సి ఐ నరేం దర్ రెడ్డి, సిబ్బంది, బంధువులు, మిత్రులు శ్రేయోభి లాషులు, అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురంలో బలిజల వివాహ పరిచయ వేదిక



హిందూపురం మేజర్ న్యూస్: బలిజ సేవాసంఘం ఆధ్వర్యం లో పట్టణం లోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం బలిజల వివాహ పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బలిజల వివాహ పరిచయ వేదిక నిర్వాహకుడు జివిఆర్ రమణ హాజరై నారు.తొలత అశేష బలిజల సమక్షంలో కైవారం తాతయ్య చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వల గావించారు.జరిగిన కార్యక్రమంలో వివాహ పరిచయ వేదిక అధ్యక్షుడు జివిఆర్ రమణ మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల మాద్రి బలిజ సామాజిక వర్గం వారు కూడా ఐక్యమత్యంగా ఉండాలని తెలిపారు. అబ్బాయి లేదా అమ్మాయి పెళ్లి వయసు వచ్చి పెళ్లి కానీ వారికి ఇలాంటి వివాహ పరిచయ వేదికలు ఎంతగానో ఉపయోగపడతా యన్నారు.తమ పిల్లలను గారాబంగా పెంచి వారి ఉన్నతికి ఎంతగానో కృషి చేస్తుంటారని అదేవిధంగా వారికి పెళ్లి చేసి మరింత ఆనందంగా ఉండాలని తల్లిదండ్రులు కలల కంటారన్నారు.బలిజ సామాజిక వర్గానికి చెందిన అమ్మాయి గాని అబ్బాయి గాని పెళ్లి కాని వారికి ఈ వివాహ పరిచయ వేదిక ద్వారా పెళ్లి అవడానికి అవకాశం ఉందన్నారు.ఈ సందర్భంగా పెళ్ళికాని అబ్బాయి అమ్మాయిల బయోడేట్లు వివాహ పరిచయ వేదిక నిర్వాహకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో హిందూపురం బలిజ సేవా సంఘం నాయకులు రాయల్ గోపాల్, రాజ్యలక్ష్మి, మోహన్, కైవారం తాతయ్య ప్రియ భక్తుడు రవి, నేపాల్ నాగరాజ్, వెంకటరాముడు, నాగరాజ్ ,గొల్లన్న ,నారాయణప్ప ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపిన పోతుల లక్ష్మి నరసింహులు..

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర మెంబర్గా ఎంపికైన పోతుల లక్ష్మినరసింహులు తన ఎన్నిక సహకరించిన రాయదుర్గం ఎమ్మెల్యే, టిడిపి పోలిట్బ్యూరో సభ్యులు కాలువ శ్రీనివాసులను ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందచేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయన కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మినరసింహులు మాట్లాడుతూ కష్టకాలంలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. పద్మశాలి కులస్థులకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలకు ప్రభుత్వం నుండి పరిష్కారం చూపాలని సూచించారు. భవిష్యత్తులో కూడా తమ ఆశీస్సులు ఉండాలని కాలువను కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రతనిధులు జానపాటి సత్యనారాయణ, పోతుల మంజునాథ్, కురుబ సంఘం యువజన రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి కాశీ విశ్వనాథ్ కాలువ శ్రీనివాసులును సన్మానించారు.



# వైద్య వృత్తిని సామాజిక బాధ్యతగా భావించాలి

**- ఐఎంఏ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమైందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ధర్మవరంలో జరిగిన 22వ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశానికి ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రతి వైద్యుడు కృషిచేయాలన్నారు. వైద్య సిబ్బంది సహకారంతోనే ఇది సాధ్య మవుతుందన్నారు. ప్రతి వైద్యుడు వైద్య సేవలు అందించడం తమ వృత్తిగా కాకుండా ఒక సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరించి మెరుగైన సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తామన్నారు ప్రభుత్వం కూడా వైద్యుల సమస్యలను పరిష్కరించేందుకు ఎళ్ళవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ సమావేశం ద్వారా రాష్ట్రంలో ఆరోగ్య సేవల అభివృద్ధి కోసం వైద్యులు, ప్రభుత్వానికి మధ్య ఉన్న సంబంధాలు మరింత బలపడుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు




పలు సమస్యలను మంత్రి గారి దృష్టికి తీసుకురాగా వాటిని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. జయచంద్ర నాయుడు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు, డాక్టర్ ఫణిధర్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, డాక్టర్ నంద కిషోర్,డాక్టర్ రవి కృష్ణ ఐఎంఏ ఏపీ రాష్ట్ర తక్షణ గత అధ్యక్షుడు, డాక్టర్ సి. జయకుమార్ ఐఎంఏ అధ్యక్షుడు ధర్మవరం, డాక్టర్ వాసుదేవ రెడ్డి, సెక్రటరీ, ఐఎంఏ ధర్మవరం, తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడికి తేదేపా నాయకుల అండ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన జనసేన నాయకుడు పెయిం టర్ రామాంజి నేయు లుకు అండగ నిలిచారు. కూటమి నాయకులు తెలిపిన వివరాల మేరకు రామాంజి కాలుకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం తన ఇంటికి వెళ్ళి పరామర్సించి మంత్రి సవిత రూ. 10వేలు, హిందుపురం పార్లమేంటు తేదేపా అద్యక్షులు నీరుగంటి చంద్ర రూ. 5వేలు ఆర్థిక సహయం అందించారు. ఆరోగ్యం బాగా చుసుకుని త్వరగా కోలుకోవాలని, మంత్రి రూ. 10వేలు ఆర్థిక సహయం తమ ద్వారా పంపించి, త్వరగా కోలుకోవాలన్నారని చంద్రా తెలిపారు. ఎల్ల వేళలా మీ కుటుంబానికి అండగ ఉంటామని ధైర్యం ఇచ్చారు. టౌన్ అద్యక్షులు వడ్డే సూరి, జనసేన కన్వీనర్ జబీ వుల్లా, ఉపాద్యక్షుడు కొల్లప్ప, సోమందేపల్లి మండల ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, మాజి ఎంపిటిసి కిష్టప్ప, సజ్జరాయుడు, ఆంజి నేయులు, రామాంజినేయులు, వీర మహిళలు వరలక్ష్మి, శిరిషా పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురైన దంపతుల మృతదేహాలకు నివాళి

**-బికె పార్థ అల్లుడు శశిభూషణ్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం, దిగువ గంగంపల్లి తండాకు చెందిన భార్యాభర్తలు దాశరథి నాయక్, దేవి భాయ్ ఆదివారం ఉదయం పిడుగుపాటుతో చనిపోయారు. వీరికి సంబంధించిన 2 ఆవులు కూడా మృతి చెందాయి. వీరి కుమారుడు జగదీష్ నాయక్ పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దాశరథి నాయక్, దేవి భాయ్ మృతదేహాలు పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి అల్లుడు శశిభూషన్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రోద్దం నరసింహులు, జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దంపతుల మృతికి తీవ్ర దిగ్భ్రాంతి

**-వ్యక్తం చేసిన జిల్లా బిజేపి అధ్యక్షులు జిఎం శేఖర్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం దిగువ గంగంపల్లిలో పిడుగుపాటుకు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోరంట్ల మండలం, దిగువ గంగంపల్లి తండాకు చెందిన భార్యాభర్తలు దాశరథి నాయక్, దేవి భాయ్ ఆదివారం ఉదయం పిడుగుపాటుతో చనిపోయారు. వీరికి సంబంధించిన 2ఆవులు కూడా మృతి చెందాయి. వీరి కుమారుడు జగదీష్ నాయక్ పరిస్థితి విషమంగా ఉండడంతో పుట్టపర్తిలోని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. పిడుగుపాటుకు భార్యాభర్తలు మృతి చెందడం బాధాకరం అని, వీరి కుటుంబ సభ్యులకు బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం వీరి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ఎక్స్ గ్రేషియా ఇప్పించి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని ప్రకటించడం జరిగింది.

## ఎద్దుల కాటన్ షోరూంను ప్రారంభించిన సినీ నటుడు సుమన్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో ఎస్ఎల్ వి సినిమా హాలు ప్రక్కన ఎద్దుల కాటన్ షోరూం ను సినీ నటుడు సుమన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు ప్రజలకు సరసమైన ధరలలో దుస్తులు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. అలాగే తిరుపతిలో వివాదాస్పదంగా మారిన లడ్డు విషయంలో మాట్లాడుతూ తిరుమల లడ్డు చాలా పవిత్రమైనదని, ప్రపంచ దేశాలలో తిరుమల ప్రసాదం దైవంగా భావించే, ప్రసాదం కల్తీ చేయడం టెర్రరిజం కన్నా ప్రమాదమని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని సినీ నటుడు సుమన్ డిమాండ్ చేశారు. ఓ ప్రైవేట్ షాప్ ప్రారంబోత్సవానికి విచ్చేసిన సినీ నటుడు సుమన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భక్తి భావంతో ఉన్న టీటీడీ బోర్డు అఫీషియల్స్ ను నియమించాలని, ఎవరి స్వలాభాల కోసం నియామకాలు చేపట్టడం సరికాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఈ విషయంపై దోషులు ఎవరైనా కఠినంగా శిక్షించాలన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్, జైన్ ఏ మతంలో ఇలాంటి సంఘటనలు జరిగిన ఉపేక్షించరాదని అన్నారు.



## పిడుగుపాటుకు గురై మృతి చెందిన దంపతులు..

**-తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం దిగువ గంగంపల్లిలో పిడుగుపాటుకు హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి చరవాణి ద్వారా తెలిపారు. గోరంట్ల మండలం, దిగువ గంగంపల్లి తండాకు చెందిన భార్యాభర్తలు దాశరథి నాయక్, దేవి భాయ్ ఆదివారంఉదయం పిడుగుపాటుతో చనిపోయారు. వీరికి సంబంధించిన 2 ఆవులు కూడా మృతి చెందాయి. వీరి కుమారుడు జగదీష్ నాయక్ పరిస్థితి విషమంగా ఉండడంతో పుట్టపర్తిలోని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. పిడుగుపాటుకు భార్యాభర్తలు మృతి చెందడం బాధాకరం అని, వీరి కుటుంబ సభ్యులకు బికే పార్థసారథి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం వీరి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ఎక్స్ గ్రేషియా ఇప్పించి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## పిడుగుపాటు మృతులకు నివాళులర్పించిన మాజీ మంత్రి

**-అంత్యక్రియలకు రూ.20వేలు ఆర్థిక సహాయం**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆదివారం ఉదయం పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం దిగువ గంగంపల్లి గ్రామంలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ అక్కడకు చేరుకొని భార్య, భర్త లు దేవిబాయి, దాశరథినాయక్ మృతదేహాల వద్ద నివాళులర్పించి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల కోసం రూ. 20వేలు ఆర్థిక సహాయం చేశారు.

## వర్షం పడితే వరద లాగానే



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని కేతగాని చేరువులోని యస్సీ కాలనీలో వర్షం పడితే వరదలాగా కనిపిస్తోందని కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ సమస్యలను వ్యక్తపరుస్తూ చిన్న పాటి వర్షాలకే కాలనీ మొత్తం చిత్తడిగ మారుతుంది. ఆదివారం తెల్లవారుజామున కురిసిన భారి వర్షానికి యస్సీ కాలనీలో నీరు భారీగా చేరింది. సంబందిత అధికారులు, నాయకులు ఈ కాలనీ వాసుల కష్టాలు తీర్చాలనీ కోరుతున్నారు. శాశ్వత పరిష్కారంగా నీరు ఇలా నిల్వ వుండకుండా చర్యలు తీసుకోవాలని యస్సి కాలని వాసులు కోరుకుంటున్నారు.

## కార్యకర్తకు అండగా ఉంటాం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో లోని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమస్యలపై అండగా ఉంటామని మాజీ మంత్రి శంకర్ నారాయణ పేర్కొన్నారు. ఆదివారం గీతా నగర్ కి చెందిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకుడు నారాయణస్వామి (సింహం) కంటికి శస్త్ర చికిత్స చేయించుకుని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి నారాయణస్వామి (సింహం పరామర్శించి తన వంతు ఆర్థిక సహాయం చేస్తూ మీ కుటుంబానికి వ్యక్తిగతంగా మేము వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉంటాయని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గంగమ్మ, వెంకటరత్నం, పెనుకొండ మునిసిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్, పంచాయతీ వైస్ సర్పంచ్ వేణు, యూత్ నరసింహమూర్తి, రామాంజనేయులు, ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన గోరంట్ల మండల పరిధిలోని కాగానిపల్లి వద్ద చోటుచేసుకుంది. సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు గోరంట్ల మండలంలోని కాగానిపల్లి వద్ద గల వెంకటస్వామి పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద వైర్లు కత్తిరించడానికి వెళ్లి వ్యక్తి మృతి చెందాడని విద్యుత్ శాఖ ఏఈ బాలకృష్ణ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారించాగా సోమందేపల్లి గ్రామం షిరిడి సాయి కాలనీ కి చెందిన మహబూబ్ భాషా (52)గా గుర్తించామన్నారు. అయితే మృతుడు శనివారం రాత్రి ట్రాన్స్ఫార్మర్ వద్దకు ఎందుకు వెళ్లాడని ఆ కోణంలో దర్యాప్తు చేస్తున్నామని కేసు నమోదు చేసుకొని పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టామన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే మా ధ్యేయం!

## – ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సి.పుల్లయ్య – ఏకగ్రీవంగా కదిరి డివిజన్ కమిటీ ఎన్నిక

**కదిరి, మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల సంక్షేమ మే ధ్యేయంగా దాదా పు 5 దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఏపీయూడబ్ల్యూజే ఎన్నో సంక్షోభాలకు గురైన తట్టుకుని నిలబడి మరెన్నో జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం చూపిం చిన ఘనత మన సంఘానికి మాత్రమే దక్కుతుందని జిల్లా అధ్యక్షులు సి.పుల్లయ్య పేర్కొన్నారు. ఆదివారం పట్టణం లోని దత్త ఫంక్షన్ హాల్ లో సీనియర్ పాత్రికేయులు శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే కదిరి నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లా డుతూ జర్నలిస్టుల సంక్షేమంతో పాటు వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తా మని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క జర్న లిస్టు సోదరుడి చిర కాల కోరిక అయినటు వంటి సొంత ఇంటి కల నెరవేర్చడానికి మొదట ప్రాధాన్యతను ఇస్తామన్నారు.ప్రభుత్వం అందజేసే హెల్త్ కార్డులను అందించి అందరికీ ఆరోగ్యం సదుపాయం అందు బాటు లోకి తీసుకొ స్తామని తెలియజే శారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో జర్నలిస్ట్ సోదరుల పిల్లలకు ఉచిత విద్యను అందించేం దుకు సత్వర చర్యలు చేపట్టేలా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసి జర్న లిస్టుల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసే ఆపదలలో ఉన్న జర్నలిస్టు సోదరులకు చేయూతని స్తామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రెస్ క్లబ్ ల నిర్మాణా లకు సహకరిస్తామని వివ రించారు. ఐజేయు సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో జర్నలిస్టుపై జరిగిన దాడులను ప్రస్తావిస్తూ ఆరోజు వారికీ అండగా ఏపీయూడబ్ల్యూజే నిలబడిన సంగతి గుర్తు చేశారు. ఆంధ్రప్రభ బ్యూరో ఇంచార్జ్ ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం మీ వెంట మేముంటామన్నారు. ఈ



కార్యక్రమంలో కదిరి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ విలేకరులు పాల్గొ న్నారు.

### ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ

కదిరి డివిజన్ అధ్యక్షులుగా ప్రవీణ్ కుమార్ రెడ్డి (ఆంధ్ర ప్రభ),జనరల్ సెక్రటరీ సాదిక్ వలి (వార్త), ఆర్గనైజర్ సెక్రెటరీ నరేందర్ రెడ్డి (99 టీవీ), ట్రెజరర్: జిలాన్ (సాక్షి), ఉపాధ్యక్షులు: శివశంకర్ (సూర్య)రవి (సాయంకాలం),చంద్రశేఖర్ రెడ్డి (ఆర్ టివి), సహాయ కార్యదర్శులుగా ప్రభాకర్ (సూర్య), రామ్మోహన్ (సాక్షి), అల్లా బకాష్ (వార్త),కార్యవర్గ సభ్యులుగా మాధవ (సూర్య), శ్రీనివాస్ (విశాలాంధ్ర),సతీష్ రెడ్డి (ఆంధ్ర ప్రభ),ఆంజనేయులు (వార్త) ,అజయ్ (కదిరి డిజిటల్ కేబుల్), లక్ష్మీపతి (ఆంధ్రప్రభ),రఘునాథ్ రెడ్డి (సాక్షి), శివ శంకర్ రెడ్డి (సాక్షి),రాజశేఖర్ రెడ్డి (వార్త) లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతనంగా ఏర్పడిన డివిజన్ కమిటీకి జిల్లా కమిటీ అధ్యక్షులు అభినందనలు తెలియజేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను పూలమాలలు దృశ్యాలవలతో జిల్లా కమిటీ అధ్యక్షులు, సీనియర్ పాత్రికే యులు సన్మానిం చారు. ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు ఫారుక్, కోల రమణ, డివిజన్లోని పలు మండలాల పాత్రికే యులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# జగన్ తిరుమల పర్యటన రద్దులో ఆంతర్యమేమిటి..

## – కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్

**మడకశిర, మేజర్, న్యూస్:** తిరుమల పర్యటనను జగన్మోహన్ రెడ్డి ఉన్నట్టుండి ఎందుకు రద్దు చేసుకొన్నారో బయట పెట్టాలని కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. స్థానిక పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోవు గోష విను గోవింధ అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ ఎస్. చంద్రశేఖర్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్త హిందువులంతా కలియుగ ప్రత్యక్షదైవంగా ఆరాధించే శ్రీ వేంకటేశ్వర స్వామికి లడ్డు , కలుషిత నైవేద్యం సమర్పిం చారని గత 15 రోజులుగా టీటీడీ అధికారు లు, ప్రభుత్వ అధినేతలు ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చేస్తున్న పత్రిక ప్రకటనల చూసి యావత్ హిందూ సమాజం తీవ్ర మనోవేద నకు గురయ్యిందని ఆయన తెలిపారు.మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం గోవు కూడా కలుషిత ఆహారం తిని ,కలుషిత పాలు ఇస్తుందని అని చెప్పడం సభ్య సమాజం తలదించుకునేలా ఆయన మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే ఆక్సిజన్ తీసుకొని ఆక్సిజన్ వదిలే జంతువు ఒక గోమాత మాత్రమేనని అలాంటి గోమాతను అవమానించడం సిగ్గుచేటని ఆయన తెలిపారు. హిందూ సాంప్రదాయం ప్రకారం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో గతంలో పాలించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలో తన సహ ధర్మ చారినితో కలిసి మీ ఐదేళ్ల పాలన వెళ్లలేదని, ఒకరే వెళ్లి పట్టువస్త్రాలు లు సమర్పించడం హిందూ సంప్రదాయాన్ని అవమానించటమేనని ఆయన తెలిపారు .తిరుమల ప్రధానార్చకులు రమణదీక్షితులు ప్రశ్నిస్తే అతనిని తిరుమల నుండి బయటికి పంపేశారని ,ప్రపంచవ్యాప్తంగా కొలిచే



వెంకటేశ్వర స్వామి బోర్డు కు క్రైస్తవ సాంప్రదాయం ఉన్న వారిని టీటీడీ చైర్మన్ గా నియమించి ఇలాంటి గోరాతి ఘోరమైన పనులు చేస్తూ, హిందువులను అవమాని చడం దారుణం అని ఆయన తెలిపారు. స్వామి మీద భక్తి, నమ్మకం ఉంటే డిక్లరేషన్ తీసుకొని తిరుమలలో ప్రవేశించాలని కోరితే తప్ప వెంకటేశ్వర స్వామి మీద భక్తి లేకనే స్వామి వారిని దర్శించడానికి వెళ్లలేదని ఆయన తెలిపారు. మహా ప్రసాదంగా భావించే తిరుమల లడ్డు తయారిలో జంతు వుల కొవ్వుల అవశేషాలు కల్తీ చేయడం ద్వారా హిందువులను , స్వామివారిని తీవ్రం గా అవమానించార నీ ఆయన తెలిపారు..ఈ పాపానికి హిందువులు దైవంగా కొలిచే గోమాత ఘోషిస్తోందనీ, వైఎస్సీపీ నాయకులు చేసిన ఈ ఘోరమైన పాపానికి ప్రాయ చిత్తంగా గోమాతకు పూజ చేశామని ఆయన తెలిపారు . అంతేకాకుండా గత టీటీడీ బోర్డ్ చైర్మన్ నాణ్యమైన లడ్డూలను భక్తులకు ఇస్తామని చెప్పి 25 రూపాయలు ఉన్న లడ్డును 50 రూపాయలకు పెంచడమే కాకుండా కల్తీ చేసిన లడ్డూలను భక్తులకు వితరణ చేసి ఆ పాపాన్ని జగన్,వైఎస్ఆర్సీపీ నాయకులు మూటగట్టుకున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున, జనసేన నాయకులు వెంకటేష్, జస్వంత్ ,బిజెపి నాయకులు చంద్రశేఖర్, లింకప్ప, ఎస్ఎన్ హనుమంతు ,వెంకటేష్ బాబు, జస్వంత్, నరసింహప్ప, కమలాకర్, సత్యనా రాయణ, పెన్నప్ప, విరుపాక్షి పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు తుమ్మ చెట్టు ధ్వంసం..

మడకశిర, మేజర్, న్యూస్: మండల పరిధిలోని గౌడన హల్లి గ్రామ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులతో కలిసి కురిసిన వర్షానికి గ్రామ సమీపంలో ఉన్న తుమ్మ చెట్టుకు కు పిడుగు పడి చెట్టు పూర్తిగా ధ్వంసం అయిందనీ స్థానికులు తెలిపారు. ఎటువంటి ఆస్తి నష్టం కానీ,ప్రాణాపాయం కానీ జరగలేదని వారు తెలిపారు.





# అంధులకు ఎన్ఆర్ఐ ఆర్థిక సాయం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** అనంతపురం కు చెందినా దంపతులు గీత, రమేష్ ఇద్దరు పుట్టుకతోనే అంధులు వీరిద్దరూ సాయి ట్రస్ట్ సహకారంతో ఒక్కట య్యారు. ఈ ఇద్దరు మంచి గాయకులు కాని వారి వద్ద మ్యూజిక్ సర్టిఫికేట్ లేదు. ఆ సర్టిఫికేట్ ఉంటే స్పెషల్ కోటలో మ్యూజిక్ కాలేజీ లో మ్యూజిక్ లెక్చరర్ గా చేరవచ్చును. అందుకు గాను మ్యూజిక్ ట్రైనింగ్ తీసుకొని పరిక్షలకు హాజరయితే గవర్నమెంట్ జాబు సాధించవచ్చు. కాని అందుకు కావలసిన ఆర్థిక పరిస్థితి వారి వద్ద లేకపోవడంతో వారు సాయం కోసం సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి ను సంప్రదించగా ఆయన అమెరికాలోని దల్లాస్ లో స్థిర పడిన తన బావమరిది కిరణ్ కుమార్ అనంతపురం కు రాగా ఆ అంధ దంపతులను వారి వద్దకు తీసుకొని వెళ్లి పరిస్థితి వివరించగా ఆర్థిక సాయం (ప్రతి రోజు ఆటో ఖర్చు , ఫీజు) మొదలగునవి వెంటనే స్పందించి ప్రతి నెల 3 వేలు చొప్పున ఇచ్చుటకు అంగికరించి 3 నెలల పైకము వారికి అందించారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, ఎన్ఆర్ఐ వారి తల్లితండ్రులు పి.జగన్నాథ్,పి.పద్మ, వారి కుటుంబ సభ్యులు, సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్, సభ్యులు రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో వృద్ధుడిపై దాడి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న టికేఫ్ వద్ద కొండన్న అనే వృద్ధుడిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఆదివారం తెల్లవారుజాము న 4 గంటల సమయంలో మద్యం మత్తులో వచ్చిన ముగ్గురు యువకులు వృద్ధుడిపై కట్టతో దాడి చేసి అతని వద్ద ఉన్న నగదును అపహరించుకుని వెళ్లినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. యాచకుడిగా తన దగ్గర ఉన్న డబ్బులను వారు ఎత్తుకెళ్లారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. తీవ్రంగా గాయపడిన అతనిని 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అక్టోబర్ 1న మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు అక్టోబర్ 1న నిర్వహిస్తున్నట్లు జెవివి నగర అధ్యక్షులు రామిరెడ్డి,చెకుముకి కన్వీనర్ రామకృష్ణలు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నగరంలోని కె.ఎస్.ఆర్ గర్ల్స్ హైస్కూల్లో జరుగు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో బి.వరలక్ష్మి హాజరవుతున్నారని వారన్నారు. ఈనెల 25న నిర్వహించిన పాఠశాల స్థాయి చెకుముకి సంబరాలు నగరంలోని 40 స్కూళ్ళలో జరిగాయని ప్రస్తుతం జరుగుతున్న మండల స్థాయి చెకుముకు సంబరాల్లో ఆ స్కూలుకు సంబంధించిన విద్యార్థులే పాల్గొంటారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.కావున విద్యార్థులు సకాలంలో హాజరు కావాలన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలు విడుదల

లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షి లో వెలసిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీ దుర్గా వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో అక్టోబర్ 3 నుండి 12 తేదీ వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామ నందన్ తెలిపారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ ఉత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహ, శ్రీనివాస్ కుమార్, గైడ్ విరుపన్న, రాము, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను ఆదుకుంటాం : కలెక్టర్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గంగంపల్లి మజరా దిగువ గంగంపల్లి తండాలో ఆదివారం ఉదయం పిడుగుపాటుకు ఒకే కుటుంబం లో ఇద్దరు మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, గోరంట్ల తాసిల్దార్ మారుతి, సీఐ శేఖర్,. పశుసంవర్ధక శాఖ అధికారుల ను అప్రమత్తం చేసి క్షేత్రస్థాయిలో జరిగిన వాస్త వాలపై నివేదికను అందజేయాలని ఆదేశించారు. అలాగే సంఘటనలో గాయపడిన వ్యక్తిని వైద్య చికిత్స నిమిత్తం తీసుకెళ్లవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో పిడుగుపాటు కు దశరథ్ నాయక్ (48) దేవి బాయి (45) గుర్త్తె మరణించడం జరిగింది. వీరి కుమారుడు జగదీష్ నాయక్ (27) గాయాల పాలవడంతో వారిని మెరుగైన వైద్య చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి అధికారులు తరలించారు. జిల్లా కలెక్టర్ కు అధికారులు సమర్పించిన నివేదిక తదనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వపరంగా కుటుంబాలను ఆదుకుంటామని మృతులకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలు చొప్పున ఎక్స్గ్రేషియా కొరకు ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరుగుతుందని గాయపడిన వ్యక్తికి రూ.50, 000లు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. అలాగే ఇదే సంఘటనలో మృత్యువు వాతకుగురిఐన అయిన 2 ఆవులు కూడా మరణించడం జరిగింది. చనిపోయిన ఒక్కొక్క ఆవుకు రూ.37,500 చొప్పున అందజేయ డం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాధిత కుటుంబాలకు కలెక్టర్ తన సంతాపాన్ని తెలియజేశారు. ప్రభుత్వపరంగా అవకాశాలు ఉన్న మేరకు కుటుంబాలను ఆదుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# పద్మశాలీల సంక్షేమానికి పనిచేస్తా..

## – రాష్ట్ర పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ సభ్యులు పోతుల లక్ష్మి నరసింహులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కుల పెద్దల ఆశీస్సులతో పద్మశాలియుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని రాష్ట్ర పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ సభ్యులు పోతుల లక్ష్మి నరసింహులు పేర్కొన్నారు. అనంతపురము జిల్లా పద్మశాలి కుల పెద్దలు పొడరాళ్ళ రామస్వామి (94) ఇందిరమ్మ(85) దంపతులను మారుతినగర్‌లోని వారి స్వగృహంలో పోతుల లక్ష్మి నరసింహులు ఆదివారం మర్యాదపూర్వ కంగా కలసి వారి ఆశ్వీరాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా పొడరాళ్ల రామస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవులల్లో అనంతపురము జిల్లా నుంచి ప్రాధాన్యత ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ చేనేతలకు ఎల్లప్పుడు చేయూతను అందిస్తారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి యువకులను గుర్తించి పదవులు ఇస్తున్నారని,పార్టీలో క్రియాశీలకంగా పని చేసే వారందరికి పదవులు దక్కాయని, నీకు మంచి అవకాశం లభించిందని, పద్మశాలి కులస్థులకు, చేనేత వారందరికి న్యాయం చేయాలని ఆయన సూచించారు. అనంతరం పోతుల లక్ష్మినరసింహులు మాట్లాడుతూ ఈ పదవికి ఎంపికతో తన పై మరింత బాధ్యత పెరిగిందని, నిత్యము అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి తెలుగుదేశం పార్టీకి కృతజ్ఞతతో పని చేస్తానని, పెద్దల ఆశీస్సులు తీసుకొని ముందుకెళ్తనని వారికి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జానపాటి సత్యనారాయణ, పోతుల మంజునాథ్ కూడా కలిసిన వారిలో ఉన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం, కుందుర్పి
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల

# ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సమస్యలను పరిష్కరిస్తాం

## – ఆత్మీయ సమ్మేళనలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్ :** ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల సమ స్యలను పరిష్కరిం చడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ప్రైవేట్ యాజమాన్యాల సమ్మేళన సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కు నూతనంగా కమిటీని ఏర్పాటు చేసిన సంద ర్భంగా కదిరి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం కేడిపిఎస్ఏ వారి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యే కందికుంట వెంకట ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల ఎదుర్కొం టున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి కి తీసుకు వెళ్తామ న్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్క రిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు సింగారెడ్డి, అధ్యక్షులు పలవల అనిల్ కుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ మూర్తి, కోశాధి కారి జయ చంద్ర నాయుడు, డీసీఈబీ మెంబర్ వేణు గోపాల్, ఉమ్మడి జిల్లా సి ఆర్ ఓ, రవి చంద్ర రెడ్డి, ఏడిపిఎస్ఏ ఉపా అధ్యక్షులు రాఘు వేంద్ర, కోశాధికారి రామ చంద్ర. నూతన కమిటీకి ఘనంగా సన్మానించారు. కదిరి డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు శంకర్, కిరణ్ కుమార్, అధ్య క్షులు, సురేష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాషా, ప్రధాన కార్యదర్శి అమ ర్నాథ్,కోశాధికారి కుమార్, వైస్ ప్రెసి డెంట్ శివ శంకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలు అది శేషు, నాగిరెడ్డి, మల్లికార్జున, గౌరవ సలహాదారులు మస్తాన్, సాదిక్ బాషా, ప్రైవేటు ఉపాధ్యా యులు పాల్గొన్నారు. విజయవాడ వరద బాధితులకు సహాయ సహకారం కోసం ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ఆర్థిక సహాయం అందిం చారు. వారికి ఎమ్మెల్యే కందికుంట అభినందనలు తెలిపారు.

## బస్సు ఐచర్ ఢీ : పలువురికి గాయాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని గార్లదిన్నె మండలం తలగాసపల్లి వద్ద బస్సు ఐచర్ ఢీకొన్న సంఘటనలో పలువురికి గాయాలైన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. తెలంగాణ రాష్ట్రంలోని కొత్తకోటకు చెందిన కొంతమంది కూలీలు దసరా పండుగను పురస్కరించుకొని ఐచర్ వాహనంలో కొత్తకోటకు వెళ్తున్నారు. వెనుక వైపు నుంచి వచ్చిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బెంగళూరు నుంచి హైదరాబాద్ వైపుకు వస్తుండగా గార్లదిన్నె మండలంలోని తలగాసపల్లి వద్ద వెనుక నుంచి ఢీకొనగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బస్సు క్లీనర్ కౌముద, కొత్తకోట క చెందిన కార్మికులు లక్ష్మీ, శ్రీశాంత్, పూజ, జయమ్మ, గౌతమ్ కుమార్, శ్రీను, నీరజ, చంద్ర లు గాయపడ్డారు. గాయపడిన వారిని 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.









# కొడిమి జర్నలిస్ట్ కాలనీలో అక్టోబర్ 3 నుంచి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం

**- 10 నుంచి 25 ఏళ్ల వయస్సుగల విద్యార్థులు, యువతకు శిక్షణ**

**- ఏపీడబ్ల్యూజెయూ రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి**




**అనంతపురము మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఏపీఎస్‌డిటి) ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ మండలం లోని కోడిమి గ్రామం కొడిమి జర్నలిస్ట్ కాలనీలో మచ్చ క్రికెట్ అకాడమీ నందు ఈనెల అక్టోబర్ 3వ తేదీ నుంచి జిల్లాలోని ఆసక్తి చిన్నారులు విద్యార్థులు మహిళా క్రికెటర్లుజర్నలిస్టుల పిల్లలకు బాలురకు మహిళా క్రికెట్ పై ఆసక్తి ఉన్న చిన్నారులకు విజయదశమిని పురస్కరించుకొని ప్రత్యేక ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీడబ్ల్యూజెయూ రాష్ట్ర అధ్యక్షులు,ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఏపీఎస్‌డిటి) చైర్మన్ మచ్చారామలింగారెడ్డి ఆదివారం తెలియజేశారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చిన్నారులు మహిళా క్రికెట్ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్నవారు వర్కింగ్ జర్నలిస్టు పిల్లలను ఉత్తమ క్రికెటర్లను తయారు చేయాలన్న లక్ష్యంతో వారికి మంచి శిక్షణ ఇచ్చి క్రికెటరు ్లగా తయారు చేయాలన్న ఉద్దేశంతోనే జిల్లాలోని ప్రతిభ ఉన్న జర్నలిస్టు పిల్లలను, ఆసక్తి ఉన్న యువ క్రికెటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా అనంతపురం జిల్లాలో కొడిమి జర్నలిస్టు కాలనీలో క్రికెట్ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పిల్లలు మహిళలు విద్యార్థులు జర్నలిస్టుల పిల్లల కోసం ప్రత్యేకంగా ఉచితంగా క్రికెట్ శిక్షణ శిబిరం నిర్వహించడం ఒక్క రూపాయి కూడా డబ్బు తీసుకోకుండా ఉచితంగా క్రికెట్ నేర్పించడం జరుగుతుందని, రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇలాంటి ఉచిత క్రికెట్ శిక్షణ లేదని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. ఎక్కడ క్రికెట్ శిక్షణ జరిగిన డబ్బులు వసూలు చేస్తారన్నారు. జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో ఉన్న ఉమ్మడి క్రికెట్ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న చిన్నారులు విద్యార్థులు మహిళలు అనంతపురం జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టు పిల్లలందరికీ కొడిమిలో ఉచితంగా క్రికెట్ శిక్షణ ఇస్తున్నామన్నారు. క్రికెట్ అంటే వ్యాపారంగా మారి పేదవాడికి అందుబాటులో లేని ప్రస్తుత పరిస్థితుల్లో ఉచితంగా నేర్పించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రస్తుతమున్న సత్యసాయి జిల్లా అనంతపురం జిల్లాలో ఉన్న క్రికెట్ ఆసక్తి ఉన్న పిల్లలు విద్యార్థులు మహిళలు వర్కింగ్ జర్నలిస్టు పిల్లలందరూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న పత్రికలు, సబ్ ఎడిటర్ల పిల్లలు యూట్యూబ్ ఛానల్స్ పిల్లలు ఇతర మీడియాకు సంబంధించిన వారందరూ ఈ ఉచిత శిక్షణలో పాల్గొనవ చ్చునని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. క్రికెట్ కు అవసరమైన క్రికెట్ సామాగ్రి క్రీడాకారులకు ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఉచితంగా ఇస్తుందని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు.క్రికెట్ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న పిల్లలు బాల బాలికలు ఈనెల 2వ తేదీ సాయంత్రంలోపు కొడిమి జర్నలిస్టు కాలనీలో క్రికెట్ అకాడమీలో నేరుగా వారి పేర్లను నమోదు చేసుకోవచ్చని ఆధార్ కార్డు ఉంటే చాలని మచ్చా తెలిపారు. ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం అనంతరం క్రికెటర్లకు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. సీనియర్ క్రికెటర్లతో క్రికెట్ శిక్షణ శిబిరాన్ని నిర్వహి ్తామని శిక్షణను ఇవ్వడానికి సీనియర్ క్రికెటర్లను ఎంపిక చేయడం జరిగిందని మచ్చా రామలింగారెడ్డి వివరించారు. క్రికెట్ నేర్చుకోవాలని ఆసక్తి గలవారు ఏపీఎస్‌డిటి జిల్లా కార్యదర్శి కె.విజయరాజు సెల్ నెం.9490062555కు సంప్రదించి కొడిమి జర్నలిస్టు కాలనీలో అప్లికేషన్లు అందచేయాల న్నారు. మరిన్ని వివరాలకు ఆర్గనైజింగ్ కమిటీ, ఎస్ ఎస్ ఖాన్,రఘుజి సెల్ నెం.8142627240, సాకే జానీ సెల్ నెం.9177493875కు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని మచ్చా రామ లింగారెడ్డి తెలిపారు.

## చిన్నారులతో కళా నైపుణ్య ప్రదర్శన



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ఆర్‌డిటి సంస్థ, సీవో ఆంజనేయులు ఆధ్వర్య ములో చిన్నారుల చేత యాడికి ప్రాంతీయ స్థాయి కళా నైపుణ్య ప్రదర్శన నిర్వహిం చారు. ఈ కార్యక్రమ ములో 6గ్రామాల చిన్నారులు పాల్గొన్నారు. వీరు మట్టితో బొమ్మలు, పెయింటింగ్, రంగోలి, చేతి అల్లికలు, ప్రకృతిలో దొరికే వస్తువులతో, పేపర్ కటింగ్ తదితర విభాగాలలో చాలా చక్కగా వారి కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కళా ప్రదర్శనలో ప్రథమ స్థానంలో నిలిచిన చిన్నారులు, అనంతరం నిర్వహించే ద్వితీయ స్థాయి ప్రాంతీయ కళ ప్రదర్శనలో పాల్గొంటారని ఆంజనేయులు తెలిపారు. చిన్నారులకు సురేష్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగనివాడి కార్యకర్త, సంఘం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాత తప్పుల్ని సరిదిద్దుకోండి

**- సిఐ సునీత రౌడీ షీటర్లకు సూచనలు**



పుట్టపర్తి క్రైం, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా పోలీసులు పాత కేసుల్లో ఉన్న రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో, పుట్టపర్తి పట్టణ సిఐ సునీత ఆధ్వర్యంలో రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ జరిగింది. సిఐ సునీత రౌడీషీటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ మీ అందరి ప్రవర్తనపై పోలీసులు ఎల్లప్పుడూ నిఘా ఉంచుతారు. ఏ చిన్న సమస్యకైనా కారణమైతే లేదా గొడవల కు ప్రేరేపిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. మీరు సత్ప్రవర్తనతో శాంతి యుతమైన, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలి అని సూచిం చారు. ఈ కౌన్సి లింగ్ ద్వారా రౌడీ షీటర్లలో మార్పు తీసుకురావాలని, వారు చట్టబద్ధంగా నడుచుకోవాలని పోలీసులు ఆశిస్తు న్నారు. పాత తప్పులు సరిదిద్దుకుని సమాజంలో మంచి పౌరులుగా మారడమే ఈ కౌన్సిలింగ్ ప్రధాన ఉద్దేశం అని సిఐ సునీత పేర్కొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

**ముదిగుబ్బ మేజర్ న్యూస్:** గతంలో పలు పోలీసు కేసులలో నమోదైన పాత నేరస్తులు, రౌడీ షీటర్లు తమ పాత పద్ధతులను మాను కొని ప్రశాంత జీవనం సాగించాలని, గతంలో చేసిన తప్పులనే చేసిన, ఫిర్యాదులు అందిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదివారం పలువురు రౌడీషీటర్లకు ముది గుబ్బ సీఐ శ్యామారావు హెచ్చరిం చారు. అనుకోని సంఘటనలు, అవసరాల వలన నేరాల కు పాల్పడిన, అల్లర్లలో పాలుపంచు కున్న రౌడీ షీటర్లుగా నమోదైన వారిపై పోలీసులో ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుం దన్నారు. రౌడీ షీటర్లుగా నమోదైన వారు శాంతి భద్రతలకు విఘాతం కల్పించినా, అల్లర్లను ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామన్నారు.



## రైలు కిందపడి గుర్తు తెలియని వృద్ధుడు మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని రైల్వే స్టేషన్ లో రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు కిం దపడి గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందాడు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు ఈ సంఘటన చోటుచేసుకుంది. 50 సంవత్సరాలు కలిగి ఉండి ఐదు అడుగుల ఎత్తు ఉన్న వృద్ధుడు వైట్ కలర్ షర్టు, వైట్ కలర్ టవాల్, కలర్ పంచితో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. అతనికి సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు లభించలేదన్నారు. సంబంధీకులు కుటుంబ సభ్యులు తగిన ఆధారాలతో రైల్వే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## అత్తపై కోడలి దాడి..



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ఇందిరా నగర్ లో అత్తపై కోడలు దాడి చేసిన సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధిం చి బాధితులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇందిరా నగర్ చెందిన గంపక్కపై ఆమె కోడలు అఖిల దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. దీంతో ఆమెను హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు సంబంధించి త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనం బోల్తా - ఇద్దరికి గాయాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడి నగరంలోని ఆజాద్ నగర్ కు చెందిన ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఆజాద్ నగర్ కు చెందిన శివ, చంద్ర అనే ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంలో జాతీయ రహదారి వైపుకు వెళ్ళగా ఒక్కసారిగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో వారికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని అటుగా వెళుతున్న కారు యజమానులు వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. వీరిలో చంద్ర పరిస్థితి అత్యంత విషమంగా ఉందని పరీక్షించిన వైద్యులు వెల్లడించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాలికల వసతి గృహంలోని సమస్యల పరిష్కారానికి కృషి

**- టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ**



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :పుట్టపర్తి పట్టణంలో ఆదివారం తెల్లవారుజామున 5:30 గంటల నుంచి 7:30 గంటల వరకు 3గంటల పాటు కురిసిన కుండపోత వర్షానికి సత్యమ్మ దేవాలయం వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహంలోకి నీరు చేరి అక్కడ ఉన్న బాలికలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకొన్న టిడిపి జిల్లా కార్యదర్శి సామ కోటి ఆదినారాయణ తక్షణమే అక్కడకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఈ సమస్య ఇలాగే ఉందని పట్టణం డెవలప్మెంట్ కావడంతో చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో ఎక్కడ చూసినా ఇష్టారాజ్యంగా పరిమితులు లేకుండా భవనాలు నిర్మించడంతో చిత్రావతి నదిలోకి పోవలసిన నీరు ఎటు పోలేక లోతట్టు ప్రాంతాలైన వేణుగోపాల్ స్వామి ఆలయం, సత్తెమ్మ గుడి, హనుమాన్ టెంపుల్, సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలోకి ఈ నీరు ప్రవేశిస్తున్నాయన్నారు. గతంలో చిన్న వర్షం పడిన ప్రత్యేకంగా నిర్మించిన కాలువల ద్వారా చిత్రావతి నదిలోకి నేరుగా పోయేవన్నారు. ఈ సమస్యపై స్థానిక శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## కోడి పందెం రాయళ్ళు అరెస్టు



తనకల్లు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఈతోడు గ్రామ సమీపంలో ఆదివారం కోడి పందెం ఆడుతున్నారని పక్కా సమాచారం మేరకు ఎస్ఐ గోపి తన సిబ్బంది కలిసి కోడిపందెం స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ దాడులలో ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 30,350 నగదు, రెండు కోడి పుంజులు స్వాధీనం చేసుకొని వారందరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. అనంతరం రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి, అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడవద్దని కఠినంగా హెచ్చరిం చారు. ఈ కార్యక్రమం లో పోలీసులు గౌడు, ఓబులేసు, లోకేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# గుండె జబ్బుల గురించి అవగాహన చేసుకోవాలి

**- స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గుండె జబ్బులు గూర్చి ప్రతి ఒక్కరూ తప్పక అవగాహన చేసుకోవాలని స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరల్డ్ హార్ట్ డే (ప్రపంచ గుండె దినోత్సవం) సందర్భంగా పలు విషయాలను వారు ప్రజలకు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఎప్పటికప్పుడు తమ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలతో పాటు ముందుగానే అవగాహన చేసుకోవడం వలన, ఆరోగ్యం కుదటపడే అవకాశం ఉందని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవితం గుండె ఆరోగ్యం మీద ప్రధానంగా ఆధారపడి ఉందని తెలిపారు. శరీరంలోని ప్రతి అవయానికి రక్తం సరఫరా జరిగేది గుండె స్పందన పైనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. గుండెలో రకరకాల జబ్బులు రావచ్చునని ఇందులో గుండె రక్త ప్రసరణ వ్యవస్థకు, రక్త నాళాలకు వచ్చే జబ్బులు, గుండె స్పందన పట్ల వచ్చే రోగాలు, పుట్టుకతో గుండె పెరుగుదల లోని లోపాల వల్ల వచ్చే గుండె జబ్బులు, గుండె కవాటాలకు వచ్చే జబ్బులు, గుండె కండరాలకు వచ్చే జబ్బులు ఉంటాయని తెలిపారు. శరీరంలో కొవ్వు శాతం పెరగడం వలన రక్తనాళాలు కూడుకుపోయి గుండెపోటు రావడం, మెదడులో రక్తనాళాలు కూడుకుపోయి పక్షపాతముగాని మరణము గాని సంభవించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలి దుర అలవాట్లకు దూరంగా ఉండటమే హృద్రోగ సమస్యలకు పరిష్కారం అని వైద్య నిపుణులు చెబుతున్నారని తెలిపారు. ఇటీవల హృద్రోగ బాధితులు పెరిగిపోయారని, పొగ తాగడం, అధిక బరువు ఉండడం, తీవ్ర ఒత్తిడికి లోను కావడం, నిద్రలేమి, జంక్ ఫుడ్ తీసుకోవడం, నూనె పదార్థాలు అధికంగా వినియోగించడం వంటి ఆహారపు అలవాట్లు గుండెకు హాని కలిగిస్తున్నాయని తెలిపారు. శారీరక శ్రమ లేకపోవడం వల్ల కూడా హార్ట్ ఎటాక్ల సంఖ్య కూడా పెరుగుతుందని తెలిపారు. గుండెకు తగిన జాగ్రత్తలు పాటించడమే వీటికి విరుగుడు అని తెలిపారు. చాలామంది ఛాతిలో నొప్పిని నిర్లక్ష్యం చేయడం వల్లనే అది ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని తెలిపారు. గుండెపోటు ఒక్కసారిగా రాదని దాని లక్షణాలు నెలరోజులు ముందుగానే కనిపిస్తాయి అని తెలిపారు. అంటే బాగా చెమట పట్టడం, త్వరగా అలసిపోవడం, చాతిలో మంటగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వారు తెలిపారు. మనం తినే ఆహారం జీవన విధానములో మార్పు తప్పక తెచ్చుకోవాలని, తప్పనిసరిగా దూరాలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. సాధ్యమైనంతవరకు కొవ్వు సంబంధిత పదార్థాలకు దూరంగా ఉండాలని, అనవసర విషయాలపై ఆలోచించి ఆందోళనకు గురి కాకూడదని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గణాంకాలలో భారతదేశం రెండవ స్థానంలో ఉందని తెలిపారు. గుండె సమస్యలతో యువకులు అకాల మరణాలకు గురవుతున్నారని ఇది ఆందోళన కలిగించే విషయమని చాలామందికి తమకు ప్రమాదం ఉందని తెలుసుకోలేకపోతున్నారని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఫాస్ట్ ఫుడ్ కు దూరంగా ఉండాలని తెలిపారు. కావున ప్రజలందరూ కూడా గుండె పట్ల తగిన అవగాహన కల్పించుకొని, డాక్టర్ యొక్క సూచనలను పాటిస్తూ, వైద్య చికిత్సలను అందుకొని పూర్తి ఆరోగ్యంగా ఉండాలని వారు తెలిపారు.

# టీచర్ల సమస్యల పరిష్కారం కోసం 2న సత్యాగ్రహ దీక్ష

**- యుటిఎఫ్ శ్రీ సత్య సాయి జిల్లా శాఖ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అక్టోబర్ రెండున శ్రీ సత్యసాయి జిల్లాలో గల అన్ని మున్సిపాలిటీ కేంద్రాలలో సత్యాగ్రహ దీక్షను చేపడుతున్నట్లు యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు సెట్టిపీ జయ చంద్రారెడ్డి, ఎం. సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సత్య సాయి జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం ధర్మవరం పట్టణం స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, శెట్టిపి జయ చంద్ర రెడ్డి, ఎం సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి సుమారు 10 సం.లు కావస్తున్న, ఈ నాటికీ ప్రభుత్వ, పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని సౌకర్యాలు, ఉత్తర్వులు, ఇదే విద్యా వ్యవస్థలో ఉన్న మున్సిపల్ టీచర్లకు మాత్రం వర్తించడం లేదు అని తెలిపారు. మున్సిపల్ హైస్కూల్స్‌లో ఇప్పటికీ తగినంత మంది సబ్జెక్టు టీచర్లు లేరు. 3, 4, 5 తరగతులను విలీనం చేశారే తప్ప పరిష్కార మార్గాలు లేవని, ఆ తరగతులు బోధించడానికి స్కూల్ అసిస్టెంట్ లను ఇవ్వలేదు అని, ప్రమోషన్లు, బదిలీలు కూడా రెగ్యులర్‌గా జరగడం లేదని మండిపడ్డారు. ఎప్పుడు నిర్వహిస్తారో తెలియదు అని, ప్రభుత్వ, పంచాయతీ రాజ్ టీచర్లకు ఇచ్చినట్లే మున్సిపల్ టీచర్లకు అర్బన్ ఎంయిఓ పోస్టులు ఇవ్వాల్సి ఉందన్నారు. ఇక మున్సిపల్ టీచర్ల పిఎఫ్ ఖాతాలు మున్సిపాలిటీలలో నిరుపయోగంగా పడి ఉన్నాయని, జీతాల నుండి మినహాయించే సొమ్ము వారి ఖాతాలకు జమ చేసేందుకు గాని, ఖాతాలలో ఉన్న సొమ్ము అవసరాలకు వినియోగించు కునేందుకు గాని అవకాశం లేకుండా పోవడం దారుణం అన్నారు. ఈ సమస్యలపై ఎన్నిమార్లు ప్రాతినిధ్యం చేసినా అవి పరిష్కారానికి నోచుకోవడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ టీచర్ల ఆందోళన రోజు రోజుకూ తీవ్రమవుతున్నది అని, ఈ నేపథ్యంలో వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2న సత్యసాయి జిల్లాలో అన్ని మున్సిపాలిటీ కేంద్రాలలో సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నట్లు వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా మున్సిపల్ హైస్కూళ్ళలో తగినంత మంది సబ్జెక్టు టీచర్లను నియమించేందుకు వీలుగా ఎస్‌జిటి, పండిట్, పియిటి పోస్టులను అప్ గ్రేడ్ చెయ్యాలి అని, నవంబర్ లోగా అప్‌గ్రేడెడ్ పోస్టులలో మున్సిపల్ టీచర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి అని, మున్సిపల్ ప్రధానోపాధ్యాయుల్లో అర్హులైన వారిని అర్బన్ ఎంయిఓలుగా నియమించాలి అని, మున్సిపల్ టీచర్లకు జిపిఎఫ్ ఖాతాలు తెరిపించాలి అని తెలిపారు. తదుపరి మున్సిపల్ పాఠశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించేలా తగిన చర్యలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ టీచర్ల బదిలీలు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు భూతన్న, సహధ్యక్షులు బాబు, సీతా మహా లక్ష్మి, కోశాధికారి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ మారుతీ, శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు తహీర్ వలీ, శివ శంకర్, హరి కృష్ణ, రమీజాభి, లక్ష్మి నారాయణ, నరేష్, సుబ్బారెడ్డి జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మహంతెశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ
# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి నిట్టూరు గ్రామ క్రాస్ వద్ద అక్రమంగా ఇసుకను తరాలిస్తున్న ట్రాక్టర్ను అదుపులోనికి తీసుకున్నట్లు సిఐ ఈరన్న తెలిపారు. ఆదివారం పెద్దతప్పులు మండలం జూటూరు గ్రామ సమీపంలోని పెన్నా నది నుండి తీసుకొని తరలిస్తున్న ట్రాక్టర్ను అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.




## గుప్పెడు గుండెను
# కాపాడుకుందాం

**- సెప్టెంబర్ 29న అంతర్జాతీయ హృదయ దినోత్సవం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** గుండె వ్యాధులపట్ల అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు కిమ్స్ సవీర హాస్పిటల్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. మూడే సందీప్. ఈ సంవత్సరం థీమ్ – “యూజ్ హార్ట్ ఫర్ యాక్షన్” అని పేర్కొన్నారు. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చొరవ చూపించడానికి ప్రోత్సహిస్తుంది.

**నివారణ**

గుండె వ్యాధులు రాకుండా నిరోధించడం అత్యంత ముఖ్యమైనది. ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ గుండె ఆరోగ్యానికి అనుగుణమైన నిర్ణయాలు తీసుకోవాలని, ఇతరులను కూడా ప్రేరేపించాలనని పిలుపునిస్తున్నారు.

**సమతుల ఆహారం:**

పండ్లు, కూరగాయలు, పూర్తి ధాన్యాలు, మరియు లీన్ ప్రోటీన్లతో కూడిన ఆహారం గుండె సంబంధిత వ్యాధులను తగ్గిస్తుంది. ప్రాసెస్డ్ ఫుడ్స్, చక్కెర పానీయాలు, మరియు అధిక కొవ్వు పదార్థాలను తగ్గించుకోవడం అవసరం.

**శారీరక వ్యాయామం:**

నిత్య వ్యాయామం గుండెను దృఢంగా ఉంచి, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, రక్తపోటును నియంత్రిస్తుంది. %ఔనూ% సిఫారసు ప్రకారం, వారానికి కనీసం 150 నిమిషాల మోతాదైన వ్యాయామం చేయడం అవసరం.

**పొగ తాగడం మానుకోవడం:**

పొగ తాగే అలవాటు గుండె సంబంధిత వ్యాధులకు ప్రధాన కారణం. పొగ తాగడం మానుకోవడం ద్వారా గుండెపోటు మరియు స్ట్రోక్ ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది.

**మద్యం పరిమితంగా తీసుకోవడం:**

అధిక మద్యం సేవనంతో రక్తపోటు పెరగడం, గుండె వ్యాధులకు కారణం అవుతుంది. మితంగా మద్యం సేవించడం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

తరచూ గుండె పరీక్షలు చేయించుకోవడం అవసరం

చాలామంది గుండె వ్యాధి రిస్క్‌లో ఉన్నప్పటికీ వారికి తెలియదు. హై బ్లడ్ ప్రెషర్, హై కొలెస్ట్రాల్ మరియు డయాబెటిస్ వంటి సమస్యలు అతి పెద్ద ప్రమాద సూచికలు. ఇవి సాధారణంగా ఆరోగ్య పరీక్షల ద్వారా తక్కువ స్థాయిలో కనుగొనబడతాయి.

**రక్తపోటు పర్యవేక్షణ:**

గుండె సంబంధిత వ్యాధులకు రక్తపోటు ప్రధాన కారణం. నిరంతరం రక్తపోటు పర్యవేక్షించి, నియంత్రించడం గుండెపోటు మరియు స్ట్రోక్ రిస్క్‌ను తగ్గిస్తుంది.

**కొలెస్ట్రాల్ స్థాయిలు:**

హై కొలెస్ట్రాల్ (LDL) అధిక స్థాయిలు రక్త నాళాల్లో ఫ్లాక్ పెరుగుదలకు దారితీస్తాయి. సాదారణ రక్త పరీక్షల ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను పర్యవేక్షించవచ్చు.

**బ్లడ్ షుగర్ స్థాయిలు:**

డయాబెటిస్ గుండె వ్యాధులతో ముడిపడి ఉంది. డయాబెటిక్ వ్యక్తులు గుండె సమస్యలకు ఎక్కువగా గురవుతారు. కాబట్టి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం గుండె ఆరోగ్యానికి కీలకం.

**మానసిక ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా పరిగణించాలి**

తాజాగా, మానసిక ఆరోగ్యం మరియు గుండె ఆరోగ్య మధ్య సంబంధం పై మరింత అవగాహన పెరుగుతోంది. దీర్ఘకాలిక ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. కాబట్టి స్ట్రెస్ తగ్గించుకునేందుకు యోగా, ధ్యానం మరియు ఇతర మార్గాలను ఉపయోగించడం అవసరం.

**ప్రపంచ గుండె దినోత్సవం యొక్క ప్రాముఖ్యత**

ప్రపంచ గుండె దినోత్సవం కారణాల, లక్షణాల, మరియు గుండె వ్యాధుల నివారణ మార్గాలపై అవగాహన పెంచుతుంది. ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను తెలియజేస్తుంది.

# పేకాట రాయళ్లు అరెస్ట్

**-32,280 రూపాయలు స్వాధీనం**



**తాడిపత్రి మేజర్ న్యూస్:** పేకాట రాయళ్లును తాడిపత్రి పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల మేరకు పట్టణంలోని నంద్యాల రోడ్డు లోఉన్న పెట్రోల్ బంక్ వెనుక పేకాట స్థావరం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో సీఐ సాయిప్రసాద్ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై ఆదివారం దాడులు నిర్వహించారు. దాడుల్లో భాగంగా పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 32,280 రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ సాయి ప్రసాద్ తెలిపారు.